నేటి
# ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 28 ఎడిటర్ : పోలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- ఆదివారం - 29 - జూన్ - 2025

## తెలంగాణకు అమిత్ షా..

- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటన
- నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు.


వివరాలు 2లో..

ఢిల్లీ: కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. అమిత్‌షాపర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

తన అధికారిక పర్యటనలో భాగంగా, షా మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో

## ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం
### - జస్టిస్ బీఆర్ గవాయ్


2లో

ఢిల్లీ: ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యాంగం అవసరమన్నారు. దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.

## భారత గూఢచార సంస్థ 'రా' కొత్త చీఫ్ గా పరాగ్ జైన్



2లో

- 'రా' తదుపరి చీఫ్ గా పరాగ్ జైన్ నియామకం
- ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు
- రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్



2

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నేడు నోటిఫికేషన్

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి

- ★'ఎన్ కన్వెన్షన్' తొలగించాక నాగార్జున ప్రభుత్వానికి 2 ఎకరాలు అప్పగించారు!: రేవంత్ రెడ్డి కితాబు
- ★కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- ★కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ★ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- ★కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం



2లో

హైదరాబాద్: ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి


2లో

## హైదరాబాద్‌లో వాహనదారులకు గుడ్ న్యూస్.. పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం

- కొండాపూర్ - ఓఆర్ఆర్‌ను కలిపే పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీగా తగ్గనున్న ట్రాఫిక్ రద్దీ
- హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగుపడిన కనెక్టివిటీ

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..
## చివరి మృతదేహం గుర్తింపు

- 260కి చేరిన మొత్తం మృతుల సంఖ్య
- మృతుల్లో 19 మంది స్థానిక నివాసితులు
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తి
- చివరి మృతుడు కచ్ ప్రాంత వాసిగా నిర్ధారణ
- రికార్డు స్థాయిలో రెండు వారాల్లోనే ప్రక్రియ పూర్తి

ఢిల్లీ: అహ్మదాబాద్‌లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించి ఒక ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 12న జరిగిన ఈ దుర్ఘటనలో


2

మరణించిన ప్రయాణికులలో చివరి మృతదేహాన్ని అధికారులు శుక్రవారం రాత్రి గుర్తించారు. దీంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి మొత్తం సంఖ్య 260కి చేరినట్టు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ ప్రక్రియతో మృతులందరి గుర్తింపు పూర్తయినట్లయింది. అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాకేష్ జోషి ఈ వివరాలను వెల్లడించారు. "విమాన ప్రమాదంలో మరణించిన

# ఏపీలో మహిళలకు ఫ్రీ బస్సు పథకంపై చంద్రబాబు కీలక ఆదేశాలు..!

- సూపర్ సిక్స్ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలన్నారు
- ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.



వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే సూపర్ సిక్స్ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలు చేస్తామంటూ ఇప్పటికే ప్రకటించిన సీఎం చంద్రబాబు.. ఇవాళ దీనిపై ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం సాఫీగా అమలు చేసేందుకు వీలుగా వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే పథకంలో భాగంగ చేపట్టాల్సిన కార్యక్రమాలపై కీలక ఆదేశాలు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు.



ఇకపై ఆర్టీసీలో ప్రవేశాెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలన్నారు. ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. సమర్థత పెంచుకోవాలని కోరారు.

## ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం..
## వార్తలను కొట్టిపారేసిన ట్రంప్


2లో

- ఇరాన్ పౌర అణు కార్యక్రమానికి అమెరికా ఆర్థిక సాయంపై కథనాలు
- 30 బిలియన్ డాలర్లు ఇస్తోందన్న ప్రచారాన్ని ఖండించిన ట్రంప్
- ఈ వార్తలను 'ఫేక్ న్యూస్'గా అభివర్ణించిన అమెరికా అధ్యక్షుడు

## ఆన్ లైన్ మోసాలు పెరిగాయి...
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


2

- విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హెూంమంత్రి అనిత
- సీసీ కెమెరాల ఏర్పాటుతో రాష్ట్రంలో నేరాలు తగ్గాయన్న మంత్రి
- టెక్నాలజీ వాడకంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుందని ప్రశంస
- ప్రతి గ్రామం, వీధి నిఘా నీడలోకి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి

## పీవీకి నివాళి అర్పించిన
## చంద్రబాబు, లోకేశ్


2లో

- మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా నివాళులు
- ఘనంగా స్మరించుకున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- దేశ గతిని మార్చిన ఆర్థిక సంస్కరణల రూపకర్త అని చంద్రబాబు ప్రశంస


2లో

## చంద్రబాబు, పవన్ మద్దతుతో మోదీ ధీమాగా ఉన్నారు: షర్మిల

- పోలవరం ఎత్తు తగ్గించడంపై ఏపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని షర్మిల విమర్శ
- ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడూ లేరంటూ ఘాటు వ్యాఖ్యలు
- రాహుల్ ప్రధాని అయితేనే విభజన హామీలు నెరవేరుతాయని స్పష్టీకరణ

## కోదండరాం, ప్రియాంక గాంధీలకు కూడా ఉద్యోగాలు వచ్చాయి: హరీశ్ రావు


2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్న హరీశ్ రావు
- జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చి 'దగా క్యాలెండర్' అమలు చేస్తున్నారని విమర్శ
- నిరుద్యోగుల 'ఛలో సచివాలయం'కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టీకరణ
- తమ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేసిన హరీశ్ రావు
- అసెంబ్లీలోనూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని వెల్లడి

## ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం..
# వార్తలను కొట్టిపారేసిన ట్రంప్

ఢిల్లీ: ఇరాన్ పౌర అణు కార్యక్రమానికి మద్దతుగా అమెరికా సుమారు 30 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమైందంటూ అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు. ఇదంతా 'ఫేక్ న్యూస్ మీడియా' సృష్టిస్తున్న కల్పిత కథనమని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ ప్రముఖ వార్తా సంస్థ ప్రచురించిన కథనం ఈ ప్రచారానికి కారణమైంది. ఇరాన్‌తో కొత్త దౌత్య ఒప్పందం కోసం ట్రంప్ కార్యవర్గం ప్రయత్నిస్తోందని ఆ కథనంలో పేర్కొన్నారు. దీని ప్రకారం పశ్చిమాసియాలోని ఇరాన్‌కు చెందిన మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడులు జరిపిన తర్వాత, శ్వేతసౌధంలో కీలక సమావేశం జరిగినట్లు తెలిసింది. ఈ భేటీలో ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో పాటు పలు గల్ఫ్ దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారని కథనం వివరించింది. ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే కొందరు ప్రతినిధులు ఇరాన్‌లోని కీలక నేతలతో ఫోన్‌లో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఇరాన్ పౌర అణు కార్యక్రమాన్ని పునరుద్ధరించేందుకు 20 నుంచి 30 బిలియన్ డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ భారీ మొత్తంలో కొంత భాగాన్ని అరబ్ దేశాలు భరించాలని అమెరికా ఆశిస్తున్నట్లు ఆ కథనంలో తెలిపారు. ఎలాగైనా టెహ్రాన్‌ను చర్చల వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతోనే అమెరికా ఈ ప్రయత్నాలు చేస్తుందనేది ఆ కథనం యొక్క సారాంశం. అయితే, ఈ మొత్తం వ్యవహారంపై అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరాన్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్నామనే వార్తలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఇదంతా కేవలం ఫేక్ న్యూస్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా అల్లిన కథనమని ఆయన స్పష్టం చేశారు.


## ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం

మొదటి పేజి తరువాయి



దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. దేశంలోని ఒక రాష్ట్రంలో ప్రత్యేక రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదని.. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఊహించారని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగమనే ఆలోచనను ఆయన ఎప్పుడూ ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని సవాల్ చేసిన సమయంలో.. కేసు విచారణకు వచ్చినప్పుడు అది తమ ముందుకు వచ్చిందని.. విచారణ సమయంలో ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుందని తెలిపారు. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరమని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను తాను గుర్తు చేసుకున్నానన్నారు. రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్‌ను విమర్శించారని గుర్తు చేశారు. రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ 'మన 75 సంవత్సరాల ప్రయాణంలో చుట్టూ ఉన్న పొరుగుదేశాల్లో పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాం. భారతదేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా దేశం ఐక్యంగానే ఉంది. ఇది రాజ్యాంగం వల్లనే సాధ్యమైంది' అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్రసింగ్ ఫడ్నవీస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత గూఢచార సంస్థ 'రా' కొత్త చీఫ్ గా పరాగ్ జైన్






ఢిల్లీ: భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. జూలై 1 నుంచి పరాగ్ జైన్ రెండేళ్ల పాటు ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు. 1989 బ్యాచ్‌కు చెందిన పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్, గతంలో పంజాబ్ డీజీపీగా కూడా సేవలు అందించారు. 2021 జనవరి 1న ఆయన డీజీపీ హోదా పొందారు. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ జూన్ 2న ఆమోదముద్ర వేసింది. గూఢచార వర్గాల్లో పరాగ్ జైన్‌కు 'సూపర్ స్లూత్' అనే పేరుంది. మానవ మేధస్సు (హ్యూమింట్), సాంకేతిక మేధస్సును (టెక్‌ఇంట్) సమర్థవంతంగా మిళితం చేసి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో ఆయన దిట్ట అని అధికారులు చెబుతుంటారు. ఈ నైపుణ్యమే అత్యున్నత స్థాయి ఆపరేషన్లకు కీలకంగా నిలుస్తుందని వారు వివరిస్తున్నారు. ఇటీవల పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసేందుకు ఆయన బృందం అందించిన ఇంటెలిజెన్స్ సమాచారం భారత బలగాలకు ఎంతగానో ఉపయోగపడింది. వీటితో పాటు, జమ్మూ కాశ్మీర్‌లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కూడా పరాగ్ జైన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంలో దోహదపడింది. గతంలో ఆయన కెనడా, శ్రీలంక వంటి దేశాల్లోనూ భారత ప్రతినిధిగా దౌత్యపరమైన సేవలు అందించారు.

## హైదరాబాద్‌లో వాహనదారులకు గుడ్ న్యూస్..
# పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్‌లో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు ఉపశమనం కలిగిస్తూ మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. కొండాపూర్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులు, విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..
# చివరి మృతదేహం గుర్తింపు

మొదటి పేజి తరువాయి



"విమాన ప్రమాదంలో మరణించిన వారిలో చివరి ప్రయాణికుడి మృతదేహాన్ని డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా గుర్తించాం. ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 260. వీరిలో 19 మంది ప్రమాదం జరిగిన ప్రాంతంలోని స్థానిక నివాసితులు" అని తెలిపారు. గత కొన్ని రోజులుగా ప్రమాద స్థలంలో కొత్తగా ఎలాంటి అవశేషాలు లభ్యం కాలేదని ఆయన స్పష్టం చేశారు. చివరిగా గుర్తించిన మృతదేహం కచ్ ప్రాంతానికి చెందిన ప్రయాణికుడిదని, దానిని శనివారం రాత్రి బంధువులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

రికార్డు సమయంలో డీఎన్ఏ పరీక్షలు

ఈ దుర్ఘటనలో మొత్తం 318 శరీర భాగాలను వెలికితీసినట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షల నిమిత్తం 250 మంది బంధువులు తమ నమూనాలను అందించారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ధనంజయ్ ద్వివేది తెలిపారు. మొత్తం మీద 253 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా, ఆరుగురిని ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా గుర్తించారు. అహ్మదాబాద్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), గాంధీనగర్‌లోని ఎఫ్ఎస్ఎల్, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) సంయుక్తంగా ఈ ప్రక్రియను చేపట్టాయి. సాధారణంగా ఇలాంటి డీఎన్ఏ మ్యాచింగ్ ప్రక్రియకు నెలల సమయం పడుతుంది. కానీ ఈ ప్రమాదం విషయంలో కేవలం రెండు వారాల్లోనే గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం. "ఎముకల నమూనాలను మెత్తటి పొడిగా, దంతాల నమూనాలను చిన్న ముక్కలుగా చేసి పొడిగా మార్చడం ద్వారా డీఎన్ఏను వెలికితీసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రత్యేక పరికరాలతో వేడి చేసి కణజాలం నుంచి డీఎన్ఏను వేరుచేస్తాం. అనంతరం అధునాతన సీక్వెన్సింగ్ ద్వారా పూర్తి డీఎన్ఏ ప్రొఫైల్‌ను రూపొందిస్తాం" అని ఎన్ఎఫ్ఎస్‌యూలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డీఎన్ఏ ఫోరెన్సిక్స్ హెడ్ భార్గవ్ పటేల్ వివరించారు. తమ బృందంలోని 32 మంది శాస్త్రవేత్తలు, పీహెచ్‌డీ విద్యార్థులు 150కి పైగా డీఎన్ఏ నమూనాలను విశ్లేషించి, 125 మందికి పైగా మృతులను విజయవంతంగా గుర్తించారని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం




అమరావతి: బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.

ఏపీలోనూ మొదలైన ప్రక్రియ

ఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కోదండరాం, ప్రియాంక గాంధీలకు కూడా
# ఉద్యోగాలు వచ్చాయి: హరీశ్ రావు



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని, హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌కు బదులుగా 'దగా క్యాలెండర్'ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత తలపెట్టిన 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం" అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం" అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు. "ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని నిలిపివేశారా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వారి హక్కుల సాధనలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

## చంద్రబాబు, పవన్ మద్దతుతో మోదీ ధీమాగా ఉన్నారు: షర్మిల



అమరావతి: రాష్ట్రంలోని అధికార, విపక్ష పార్టీల ఎంపీలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును కుదిస్తున్నా టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఎంపీల్లో ఒక్కరూ కూడా కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం చేయడం లేదని ఆమె మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుంచి 41 మీటర్లకు తగ్గించి, ప్రాజెక్టును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని షర్మిల ఆరోపించారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో మాట్లాడే "ఒక్క మగాడు కూడా లేరా?" అంటూ నిలదీశారు. బనకచర్ల స్లూయిస్ విషయంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలే తమ పార్టీ విధానమని, నీటి హక్కుల సాధన కోసం అన్ని పార్టీలతో కలిసి పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ భవిష్యత్తుపై మాట్లాడుతూ, "కాంగ్రెస్ ఒక మహాసముద్రం లాంటిది. పిల్ల కాలువలన్నీ చివరికి సముద్రంలో కలవాల్సిందే. ఈ విషయం వైసీపీకి కూడా వర్తిస్తుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇస్తున్న మద్దతుతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రంలో ధీమాగా ఉన్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాకపోతే, రాహుల్ గాంధీ ప్రధాని కాకపోతే విభజన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సహా ఇతర హామీల సాధన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమె పునరుద్ఘాటించారు.

## పీవీకి నివాళి అర్పించిన
# చంద్రబాబు, లోకేశ్



అమరావతి: భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మార్చిన మహనీయుడు పీవీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. పీవీ నరసింహారావు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొంటూ ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. "భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను" అదే విధంగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పీవీకి నివాళులర్పించారు. తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ కీర్తి గడించారని లోకేశ్ గుర్తుచేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పీవీ దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అమరావతి: "గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతికతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.



ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.

ప్రపంచ నగరాలతో పోటీ

హైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది



లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్ ప్రణాళికలు.. కాలుష్య నియంత్రణ

భవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజన

హైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

# తెలంగాణకు అమిత్ షా..

మొదటి పేజి తరువాయి



తన అధికారిక పర్యటనలో భాగంగా, షా మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో దిగి, అక్కడి నుండి నేరుగా నిజామాబాద్‌కు వెళ్తారు. ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపూరి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. ఈ పర్యటనలో ముఖ్యమైన అంశాలలో ఒకటి నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం. పసుపు బోర్డు ఏర్పాటు ఈ ప్రాంతంలోని పసుపు రైతుల దీర్ఘకాల డిమాండ్, ఈ ప్రారంభోత్సవం తెలంగాణలో వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా పసుపు సాగు, ఎగుమతికి ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది.

## ఏపీలో మహిళలకు ఫ్రీ బస్సు పథకంపై
# చంద్రబాబు కీలక ఆదేశాలు..!




మొదటి పేజి తరువాయి

ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. సమర్థత పెంచుకోవాలని కోరారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలన్నారు. బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్ ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించాలన్నారు. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని తెలిపారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే మహిళలు 2.62 కోట్లు ఉన్నారని, వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉందన్నారు. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చన్నారు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుందని తెలిపారు. అయితే ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్న ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మెరుగ్గా ఉండాలని సీఎం ఆదేశించారు.

## మందకృష్ణ మాదిగ కు మర్యాదపూర్వకంగా కలిసిన దేరంగుల ఈశ్వర్




యాచారం నేటి ప్రభాత సూర్య ( జూన్ 28) :. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు , పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను హైదరాబాదులో ఆయన స్వగృహంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్ పుష్పగుచ్చంతో , మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6వేల పెన్షన్, వాగ్దానం అమలు చేయలేదని మందకృష్ణ మాదిగ తెలిపారు. ప్రభుత్వంతో వికలాంగులు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ ను వికలాంగులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వెంటనే స్పందించి మీ ఉద్యమానికి మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నర్సాపూర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చెయ్యాలి
## రైతులకు,ఆదివాసీలకు రవాణా సౌకర్యం కల్పించాలి
### కనికరపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్



నేటి ప్రభాత సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి జూన్ 28: తాండూర్ మండలంలోని నర్సాపూర్ ఆదివాసీ గుడానికి వెళ్లి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు,వాగు వద్ద ఉన్న తాత్కాలిక ఆదివాసీలు ఏర్పాటు చేసుకున్న రోడ్ డ్యాం ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నర్సాపూర్ గ్రామ ఆదివాసీలు,రైతులు ఎం పాపం చేశారని పాలకులు బ్రిడ్జి నిర్మాణం చెయ్యడం లేదు,గతంలో వర్షాలు పడి వాగు పొంగి పోర్లడంతో అనారోగ్యంతో ఉన్న గ్రామ పటేల్ కు వైద్యం అందక మరణించడం జరిగింది.వర్షాకాలంలో ఇక్కడి ఆదివాసీలు,ఇతర గ్రామల నుంచి వచ్చే రైతులకు ఈ వాగు ఇబ్బందికరంగ ఉన్నది.జిల్లా అధికారులు,స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి.బ్రిడ్జి నిర్మాణం చేయించాలని కోరుచున్నాము. కనికారపు అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,ఆత్రం బాదిరావు,సోయం ప్రభకర్,కుర్సింగ దిందర్ సావ్,కుమురం జంగు,కొట్నాక శ్యామ్ రావ్,ఆత్రం భీం రావ్, కొట్నక బొజ్జి రావ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి
## ఆర్టీసీ డిపో సీఐ గారికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు




షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూన్ 28): షాద్ నగర్ నియోజకవర్గం, కేశంపేట్ మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,ప్రయాణికులు నిర్దవెల్లి గ్రామం,శ్యామ్ రావు తండా నుంచి కాలినడకన లేమామిడి వచ్చి బస్సులకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది, అలాగే షాద్ నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాలినడకన వెళుతున్నమని విద్యార్థులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే వర్షాకాలం కావడంతో ఈ కష్టాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి నెలకొంది.శనివారం నిర్దవెల్లి గ్రామ నాయకులు షాద్ నగర్ డిపో మేనేజర్ ను కలిసి తమ సమస్యను విన్నవించి అనంతరం సీఐ సుధాకర్ కి కలిసి వినతిపత్రం అందజేశారు.నిర్దవెల్లి నుండి ఉదయం వేళలో 8-00 ని:లకు సాయంత్రం వేళల లో షాద్ నగర్ నుంచి 4-00గంలకు బస్సు సౌకర్యం కలిపించాలని డిపో సీఐను కోరడం జరిగింది. త్వరగా సమస్యను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులందరు షాద్ నగర్ బస్ డిపో ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు అవ్వారి ఉమాపతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి.ఆమేర్ , నాగరాజు , శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చిన చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలోని ఆశ్రమానికి లేగ దూడ బహూకరణ
## దాతలు..తోట చంద్రయ్య యాదవ్ కొమరమ్మ, దంపతులు.



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూన్ 20) : శ్రీకృష్ణ పరమాత్మ గోపాలుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నవి, ఒక గోవును దానం చేస్తే సహస్ర గోవులను దానం చేసిన ఫలితం కలుగుతుంది.. శ్రీకృష్ణ పరమాత్మని అనుగ్రహం సకల దేవతల ఆశీస్సులు కలుగుతాయి గోదానం, భూదానం, ఎంతో పవిత్రమైనవి ఎంతో గొప్పవి, దానం చేసిన వారి కుటుంబాలు ఎంతో అభివృద్ధి, విద్యావంతులు, ధనవంతులు అవుతారు.. అనే భావనతో శనివారం శ్రీ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి గో ఆశ్రమానికి గోవు (లేగ దూడ) బహూకరించిన బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామ నీకి చెందిన తోట చంద్రయ్య యాదవ్ కొమురమ్మ, కూతురు శ్రీవాణి, కుమారుడు హర్షవర్ధన్ యాదవ్, టింకు యాదవ్, కుటుంబ సభ్యులు షాద్ నగర్ పరిధిలోని చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి" గో" ఆశ్రమానికి లేక దూడ ను తోట చంద్రయ్య యాదవ్ కుటుంబం వారి మొక్కులు తీర్చిన శ్రీ ఆంజనేయస్వామి గో ఆశ్రమానికి లేక దూడ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ లింగం యాదవ్ దేవి, డి అంజన్ కుమార్ యాదవ్ డి రేవంత్ కుమార్ యాదవ్ మల్లయ్య యాదవ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## . ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్ ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య (జూన్ 28) రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్ ను శనివారం సందర్శించారు. ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్ లో కొనసాగుతున్న 15 అదనపు జిల్లా న్యాయస్థానాన్ని, రెండు సీనియర్ న్యాయస్థానాలను, రెండు జూనియర్ న్యాయస్థానాలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించబోయే ఇబ్రహీంపట్నం న్యాయస్థానాల సముదాయా స్థలాన్ని సందర్శించారు. కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని చెప్పారు.అదేవిధంగా స్టేషన్ ఇబ్రహీంపట్నం వారు అడిగిన అవసరాలు క్యాంటీన్, కోర్టు బిల్డింగ్స్ అదేవిధంగా ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు తదితర అవసరాలను వారి ముందు ఉంచితే వాటికి సానుకూలంగా స్పందించి హైకోర్టుకు నేను ప్రపోజల్ పంపించి త్వరగా నిర్మాణం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శంకర్ శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్, అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు ఎలమోని భాస్కర్, సహాయ కార్యదర్శి కసరమోని కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులైన శ్రీనివాస్ రెడ్డి అంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిని బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం తరపున ఘనంగా సన్మానించారు.



## బండ లేమూర్ - గట్టుప్పల్ బస్సును నడిపించాలి
## విద్యార్థుల కోసం అదనపు ట్రిప్ బస్సును నడిపించాలి.



మంచాల- నేటి ప్రభాత సూర్య (జూన్ 28) : ఆగిన బండ లేమూర్ - గట్టుప్పల్ బస్సును నడిపించాలని అలాగే విద్యార్థుల కోసం అదనపు బస్సును నడిపించాలని మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ఆర్టీసీ అధికారులను శనివారం కోరారు.ఈ మేరకు శనివారం బండ లేమూర్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డు కొట్టుకపోయి ఆర్టీసీ బస్సు అగిపోయినందున ఆ రోడ్డుపై మట్టి పోసి రిపేర్ చేయడం జరిగిందని చెప్పారు. వెంటనే అపివేసిన ఆర్టీసి బస్సు ను నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బండ లేమూర్ నుండి ఆరుట్ల,మంచాల,ఇబ్రహీంపట్నంకు ప్రతిరోజూ పాటశాల,కళాశాలలకు విద్యార్థులు పోయివస్తున్నరని తెలిపారు. వారికి బస్సులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కావున బండలేమూర్ నుండి ఉదయం 8 గంటలకు ఒక ట్రిపు అలాగే సాయంత్రం ఇబ్రహీంపట్నం నుండి 4.00, 6.00 గంటలకు ఆర్టీసీ బస్సు ట్రిప్పులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ వార్డ్ సభ్యులు ఆకారం కృష్ణ, జాపాల సుదర్శన్, గ్రామస్థులు కొట్టం సత్యం, జాపరిగుడెం సతయ్య, లోంగారి జంగయ్య, కెల్లోత్ కిషన్, వల్లపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు
## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



మంచాల-నేటి ప్రభాత సూర్య (జూన్ 28) లిమంచాల మండలంలో రూ 171.50 కోట్లతో పలుఅభివృద్ధి పనులు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి పరచడమే ప్రభుత్వం ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం రోజున మంచాల మండలంలోని నోముల మంచాల ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్ తండా, లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, ఎడమ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, జెనిగ వెంకటేష్ యాదవ్, వేణుగోపాల్ రావు, పంది రమేష్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ నాయక్, మోతీరామ్ నాయక్ ,రాంచందర్, కావలి శ్రీనివాస్, రాందాస్ నాయక్, పెర్క మూర్తి గోరె వీరేష్ గౌడ్, జిలమోని సత్తయ్య, ధనంజయ్య, కారింగు జంగయ్య గౌడ్, ఎర్పుల రాజు, బద్దుల బాలయ్య, కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, ఐలయ్య కందకట్ల, జైపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రాఘవ, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు మంతని శివ యాదవ్, దండేటికార్ మహేందర్, పల్లాటి రవి, రావుల శ్రీను, బాలు నాయక్, బాలకోటి నాయక్, గణేష్ యాదవ్, రవి శంకర్, శేఖర్ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, చేతల్ల సతీష్, పాండాల శ్రీనివాస్, రావుల నాగరాజు, కుకుడాల నరేందర్ రెడ్డి,రాజ్ కుమార్, సురేష్, శివ శంకర్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 28) మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఎలిమినేడు నుండి తుర్క గూడ, ఎలిమినేడు నుండి సాహెబ్ గూడ వరకు రోడ్డు కావాలని అడగడం జరిగింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంబడే ఎస్టిమేట్ చేసి ప్రపోజల్ పంపండి అని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. దీనికి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి,పట్నం శివశంకర్,కొట్టాముల శ్రీశైలం,గట్టు జంగయ్య ,పొగాకుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ సంఘం సమస్యలను వెంటనే పరిష్కరించండి
## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత
### రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి
### రెడ్డి జేఏసీ సంఘం జిల్లా అధ్యక్షుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి

యాచారం నేటి ప్రభాత సూర్య ( జూన్ 28):. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి జేఏసీ నిరుపేదల సమస్యలను



వెంటనే పరిష్కరించాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి, రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. శనివారం ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డిలు లక్షలాదిమంది నిరుపేదలు ఉన్నారు. ప్రభుత్వం రాజువ్ వికాస్ పథకములో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రెడ్డి జేఏసీ సంఘం భవనం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ సెక్రెటరీ అనుద్రా రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్టళ్ల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి




ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ జూన్ 28: ప్రైవేటు హాస్టల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చూడాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు ఇబ్రహీంపట్నంలోని ప్రైవేట్ హాస్టల్ అన్ని నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఎటువంటి డ్రగ్స్ వాడుతున్నట్టు అనుమానం వచ్చినా వెంటనే పోలీసు వారికి సమాచారం అందజేయాలని కోరారు. అలాగే కచ్చితంగా రాత్రి 9 గంటల తర్వాత హాస్టళ్లలో గేట్లను మూసివేయాలని,విద్యార్థులను రోడ్లమీద తిరగనియ్యకూడదని ఆయన తెలిపారు. ఇటువంటి గొడవలకు ఆస్కారం ఇవ్వద్దని ఎవరైనా శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించాలని ప్రభుత్వం యొక్క సూచనలను సలహాలను కచ్చితంగా పాటించాలని ఆయన సంఘ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన నియమ నిబంధనల ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ పోలీసు మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారుల యొక్క సూచనల మేరకు అన్ని హాస్టళ్లపై చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. నిబంధనలు పాటించని హాస్టల్లపై చర్యలు తీసుకోవడానికి తామే ముందుకు వచ్చి వారిపై ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యార్థులందరికీ కూడా నాణ్యమైన భోజనము ఖచ్చితమైన రక్షణ కల్పించే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు సహకరిస్తున్న పోలీస్ సిబ్బందికి గౌరవనీయులైన ఏసీపీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సీనియర్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గౌడ్, శ్రీనివాస్, ఏసిపి రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు దేవేందర్, బాలరాజ్, ధనరాజ్, జగన్ మోహన్ రెడ్డి, జోజి రెడ్డి, నరసింహ్మారెడ్డి, వల్లవోజు శ్రీధర్, మంతెన రవీందర్, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, ధనంజయ, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, విజయ్, అనిల్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జూన్ 28) : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి జులై రెండవ తేదీన మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయిసన్నిధి వరకు పూరి జగన్నాథ రథయాత్ర భాజా భజంత్రీలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలతో రథయాత్ర కొనసాగుతుందని చింతపల్లి శివాలయ చైర్మన్ కొమిశెట్టి వెంకటయ్య, గ్రామ హిందూ బంధువులు తెలియజేశారు.భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను యువతకు తెలియజేసి వారిని భాగస్వాములను చేసేవిదంగా రథయాత్ర కొనసాగుతుందన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వివిధ గ్రామాలప్రజలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ప్రముఖులు కోరారు.ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి కృష్ణయ్య, చెనమోని రాములు, గోవింద్ రవి, బొలసాని సత్యనారాయణ, కొక్కొండ నారాయణ, ఉప్పల యాదయ్య,శివర్ల రమేష్, వీరమల్ల యాదయ్య, భోగరాజు సుదర్శన్, బిక్షం, సోమరాజు ప్రదీప్, ఆదిత్యని భాస్కర్ శర్మ, గంట జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండల టిడిపి అధ్యక్షునిగా కొంపెల్లి అశోక్
### టిడిపి బలోపేతానికి తన శక్తివంతన లేకుండా కృషి చేస్తా.
### చిట్యాల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొంపల్లి అశోక్.

: చిట్యాల మండల పార్టీ టిడిపి అధ్యక్షులుగా కొంపెల్లి అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిట్యాల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొంపల్లి అశోక్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు నిలబెట్టడం కాకుండా గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.చిట్యాల మండలం ముప్పమల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నల్లగొండ జిల్లా నకరికల్లు నియోజకవర్గం నాలుగు మండలాల కమిటీల ఎంపిక చేశారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు పులుసు శేఖర్ పరిశీలనలో రుద్రవరం యాదగిరి నాయకత్వంలో చేయడం జరిగినది. నార్కెటీల్లి అధ్యక్షుడు - బంధారపు శివరామ్ ప్రసాద్, కేతేపల్లి అధ్యక్షుడు - వెంకట రెడ్డి, చిట్యాల అధ్యక్షుడు - కొంపల్లి అశోక్, రామన్నపేట అధ్యక్షుడు - ఫజల్ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లింగాల యాదయ్య, ఆర్రూరు సత్తయ్య, చెన్నరపు సత్తయ్య, చింత రాజు, మేడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామిపై అవాస్తవ ప్రచారం చేస్తే సహించేది లేదు. అల్లి అంజన్ యాదవ్

ఎన్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని జిల్లా నాయకులు ఆల్లి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు.ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలోనిమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి రాబోయే కొత్త కమిటీల ఏర్పాటుపై,పార్టీ కార్యకర్తలతో విపులంగా చర్చలు జరిపారు.ఈ కార్యక్రమం నాటికి, కొంత మంది వేరే వర్గాలకు చెందిన నాయకులు, అనవసరమైన మరియు అవాస్తవమైన ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల పార్టీకి అప్రతిష్ట కలిగించడమే కాకుండా, కార్యకర్తల మధ్య అపోహలు, గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి ప్రచారం వలన కాంగ్రెస్ పార్టీకి, ఎన్ ఎస్ యు ఐ నష్టం కలుగుతుందని సూచించారు.ఈ దుష్ప్రచారాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించడం జరిగిందని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై రాష్ట్ర కమిటీ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాల వలన ఎన్ ఎస్ యు ఐ లక్ష్యాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధమైన అనవసర ప్రచారాలు, కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ యొక్క భావితరాల లక్ష్యాలను మరింత బలహీనపరచే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ కి సంబంధం లేని వ్యక్తులు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారని విమర్శించారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు.

## బహుభాషా కోవిదుడు బారతరత్న పీవీ నరసింహారావు 105వ జయంతి

భారతరత్న బహుభాషా కోవిదుడు పీ.వీ .నరసింహారావు 105 వ జయంతిని పురస్కరించుకొని పివిసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వారి విగ్రహానికి పుష్ప మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, ఆర్.కె.పురం హనుమాన్ టెంపుల్ ధర్మకర్త ప్రముఖ న్యాయవాది కానాల శ్యాంసుందర్రావు, మురుకుంట్ల రాజేశ్వర శర్మ, దేవులపల్లి అశోక్ కుమార్, గుడా రాజేశ్వరరావు, ఊరే ప్రసాదరావు, గూడ జయరాం, తడకమల రంగసాయి, గాదే జయ చందర్, వీరరాజు, దేవులపల్లి నర్సింహారావుమురళీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పివి ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకోవచ్చారు

భారతదేశ పూర్వ ప్రధాని, స్వర్గీయ పి వి నరసింహ రావు జయంతి సందర్భంగా శాసనసభ భవనం లాబీ హాల్ లో పివి నరసింహ రావు చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూపివి నరసింహ రావు దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. ప్రధానమంత్రిగా ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని , ఆర్థికవేత్తగా దేశాన్ని ముందుకు నడిపించారని ఆయన అన్నారు. పివి గొప్ప మేధావి , బహుభాషా కోవిదుడని ఆయన కొనియాడారు. 14 భాషల్లో అనర్గళంగా మాట్లాడేవారన్నారు. నిజాయితికి, నిరాడంబరతకు నిలువుటద్దం పివి నరసింహా రావు ని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అలాగే శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి పరిపాలన దక్షకుడు అయిన పివీ నరసింహ రావు గారన్నారు.

# RNI పత్రికలపై వేటు

నెంబర్ లేకుండా పత్రిక లో ఊహాజనిత వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి... % కఠిన ఆదేశాలు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు .. త్వరలో జిల్లా లకు ఉత్తర్వులు

PRESS REGISTRAR GENERAL OF INDIAఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని లేని పత్రిక లు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్,%ా=+×%. న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి %=ీ×% లేని పత్రికలపై వేటు కు రంగం సిద్ధం చేసింది కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు %=ీ×% లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని, అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జరీ చేశారు.

## మాదిగ హక్కుల దండోరా లో చేరికలు



నేటి ప్రభాత సూర్య 28:బెల్లంపల్లి మాదిగ హక్కుల దండోరాలో చేరికలు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపెల్లి సతీష్ మాదిగ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజాం మాదిగ గారు ఎక్స్ కౌన్సిలర్ సముద్రాల శీను మాదిగ సీనియర్ నాయకులు వేముల రాము మాదిగ ను కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజాం మాదిగ మాట్లాడుతూ మాదిగలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మాదిగ హక్కుల దండోరా ముందుండి పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అరకొండ శేఖర్ మాదిగ సీనియర్ నాయకులు ఎక్స్ కౌన్సిలర్ లింగపల్లి రాములు మాదిగ, పుల్లూరి కనకరాజు మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ కుశన పెల్లి రాజలింగు మాదిగ, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపెల్లి సతీష్ మాదిగ, ఉపాధ్యక్షులు సిరికొండ మహేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గద్దల కుమారస్వామి మాదిగ, కార్యదర్శి కడప శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


## నూతన కమిషనర్ ని సన్మానించిన మాదిగ హక్కుల దండోరా నాయకులు



నేటి ప్రభాత సూర్య జూన్ 28: బెల్లంపల్లికి నూతనంగా వచ్చిన కమిషనర్ తన్నీరు రమేష్ ని మాదిగ హక్కుల దండోరా నాయకులు శాలువాతో పూల పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజాం మాదిగ బెల్లంపల్లి వార్డులో పలు సమస్యలపై కమిషనర్ తో చర్చించారు కమిషనర్ పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజాం మాదిగ,రాష్ట్ర సీనియర్ నాయకులు ఆరకుండా శేఖర్ మాదిగ, నియోజకవర్గ చేరికల ఇంచార్జ్ కుశనపెల్లి రాయలింగు మాదిగ, సీనియర్ నాయకులు లింగంపల్లి రాములు మాదిగ, సముద్రాల శ్రీనివాస్ మాదిగ, వేముల రాము మాదిగ, పుల్లూరి కనకరాజు మాదిగ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపల్లి సతీష్ మాదిగ, ఉపాధ్యక్షులు సిరికొండ మహేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గద్దల కుమారస్వామి మాదిగ, కార్యదర్శి కడప శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించాలి

### పీఈటి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్



యాచారం నేటి ప్రభాత సూర్య (జూన్ 28):. గాల్ రెడ్డి హర్షవర్ధన్ సహకారంతో సహకారం తో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ నికోలస్ , ఐఏఎస్ , పిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్, కలిసి వ్యాయామ విద్య అభివృద్ధి కోసం వినతి పత్రం అందజేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ జి ఎఫ్ పాఠశాల రాష్ట్రస్థాయి క్రీడలు ఉమ్మడి జిల్లాల పరంగా విభజించిన 33 జిల్లాల పరంగా విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ప్రైమరీ స్కూళ్లకు పి టిలను నియమించి వ్యాయామ విద్యను, బలోపేతం చేయాలని కోరారు. ఎస్ జి ఎఫ్ క్రీడల బడ్జెట్ ఎప్పటికప్పుడు విడుదల అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి




తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య: వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసె న్స్‌లు తీసుకోవాలని తుర్కయంజాల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా శనివారంతుర్కయంజాల్ లోని పలు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారస్థులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసు కుని పురపాలక సంఘం ఆదాయం పెరిగేందుకు సహకరించాలన్నారు. సిబ్బంది ప్రతిరోజూ వ్యాపార సముదాయాలు సందర్శించి ట్రేడ్ లైసెన్స్ లేని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు .సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి ఎంపీడీవో కే రాధారాణీ



యాచారం నేటి ప్రభాత సూర్య ( జూన్ 28):. ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో యాచారం ఎంపీడీవో కే రాధా రాణి మాట్లాడారు. శనివారం మండల పరిధిలో తులేకుర్దు గ్రామములో నర్సరీలను, ప్లాంటేషన్ ను పరిశీలించారు. మొక్కలను ప్రతి ఒక్కరు నాటాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. సెక్రటరీ హేమలత ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. గ్రామ పలు సమస్యల పైన ఎంపీడీవో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీలత, ఏపీవో లింగయ్య, సెక్రటరీ హేమలత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంను గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి

పెంచిన బస్ చార్జీలు, ఇతర అన్ని రకాల నిత్యవసర అధిక ధరలను నియంత్రించాలి

బెల్లంపల్లి ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేసిన ఎం సి పి ఐ యు పార్టీ నాయకులు




నేటి ప్రభాత సూర్య జూన్ 28: ఎం సిపిఐయు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బెల్లంపల్లిలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో గారికి ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్, మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినారని ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణను విశ్వసించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి, రెండు హామీలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలకు బడ్జెట్ లేదని, ఈ సంవత్సరం ఆరు నెలల కాలం గడిపినారు ప్రజాస్వామిక హక్కులపై గత పాలకులులే నిర్బంధాలు తీవ్రమయ్యాయని, గత పాలకులను ఓడించి మిమ్ములను గద్దెనెక్కించితే పరిపాలనను ప్రజా అనుకూలంగా చేయడంలో వైఫల్యం చెందినారని రాష్ట్రంలో విద్య, వైద్యం దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని సీజన్ వ్యాధులు విజరుంపన జరుగుతున్న గ్రామంలో హెల్త్ క్యాంపులు లేవని, రాష్ట్రంలో ఇప్పటికీ వందలాది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, జాతీయ రహదారుల మినహా మిగిలిన రహదారులు ( రోడ్లు) పై ప్రయాణం చేయాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయని, రాష్ట్రంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా తమ గుప్పెట్లోకి తీసుకొని వ్యాపారం చేస్తున్న అధికారులు నిరోధించడం లేదని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కార్యకలాపాలు, ఇతర అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేసే పరిస్థితి ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వటం లేదని, పేద ప్రజలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యం వలన అసలైన అలబ్ధిదారులు మోసపోతున్నారని, వయస్సు పైబడిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు, మీరు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, కానీ బస్ చార్జీలు, రైలు చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినాయి అని, ఈ పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎం సిపిఐయు మండల కమిటీ తరఫున కోరుతున్నాం కావున తమరు మా యందు దయవుంచి ఈ క్రింద పేర్కొనబడిన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని ఎం సి పి ఐ యు పార్టీ మండల కమిటీ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం

### 1,డిమాండ్స్

1, ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో భాగం అయిన చేయూత పెన్షన్, ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన నెలకు 12 వేల రూపాయలు, వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం సంవత్సరమునకు ఇస్తానన్న రూపాయలు 15000 రూపాయలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీ మహిళలకు నెలకు 2500 హామీ తక్షణమే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల హామీని, జర్నలిస్టులకు ఇంటి స్థలం హామీలకు తక్షణమే అమలు చేయాలి 2, భూభారతి చట్టంలో గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి3, లిపెంచిన బస్సు చార్జీలు ఇతర అన్ని రకాల నిత్యావసర అధిక ధరలను నియంత్రించాలి.4, అన్ని గ్రామాలకు పక్కా రోడ్లను నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలి5, లిపేద ప్రజలు వేసుకున్న గుడిసెల ఇళ్ల స్థలాలకు పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.6, ప్రభుత్వ భూములు పరిరక్షణకు కఠినంగా చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ మాఫియా భారీ నుంచి ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి,7, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలిలి 8, విద్య, వైద్య రంగాలను ప్రైవేట్ రంగం నుండి తొలగించి ప్రభుత్వ రంగంలోకి తీసుకొని రావాలి.9, లిప్రజల కనీస ప్రజాస్వామిక హక్కు అయినా నిరసన హక్కుకు గ్యారెంటీ ఇచ్చి ఈ ప్రభుత్వం లో సభలు, సమావేశాలను, నిరసన కార్యక్రమాలను, అణచివేతకు గురిచేయడాన్ని తక్షణమే వీరనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అక్రిడేషన్ కార్డు కాల పరిమితి మరో మూడు నెలలు పొడిగింపు

కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి :

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.



నేటి ప్రభాత సూర్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి జూన్ 28: శాంతి భద్రతల,నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం 24/7 నిరంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అలాగే కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణం లోని కాల్టెక్స్ ఏరియాలోని ఏటీఎం దొంగతనానికి యత్నం చేసిన దొంగలని చాకచక్యంగా పట్టుకొన్న నేన్నాల్ ఎస్ఐ ప్రసాద్, బ్లూ క్లోట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ సాయి, హోం గార్డ్ సంపత్ లను సిపి గారు కాష్ రివార్డ్ అందించి అబినందనలు తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు సిసి హరీష్ పాల్గొన్నారు.

### రెడ్డి జేఏసీ సంఘం సమస్యలను వెంటనే పరిష్కరించండి

### ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

### రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి

### రెడ్డి జేఏసీ సంఘం జిల్లా అధ్యక్షుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి



యాచారం నేటి ప్రభాత సూర్య ( జూన్ 28):. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి జేఏసీ నిరుపేదల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి, రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. శనివారం ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డిలు లక్షలాదిమంది నిరుపేదలు ఉన్నారు. ప్రభుత్వం రాజీవ్ వికాస్ పథకములో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రెడ్డి జేఏసీ సంఘం భవనం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ సెక్రెటరీ అనుద్రా రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మా ఇండ్లకు భూమి పూజ చేసిన కౌన్సిలర్ బండి ప్రభాకర్



బెల్లంపల్లి నేటి ప్రభాత సూర్య జూన్ 28: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమము బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా పేద ప్రజలకు ఇల్లు కట్టియాలని బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు గంగారాం నగర్ గాంధీనగర్లలో ఏరియాలోని ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగేనవేణి. నరేష్, నగేష్, సదానందం, కమలాకర్, ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బస్తి ప్రజలు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి నేటి ప్రభాత సూర్య (జూన్ 28): నేన్నెలా మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ గత నాలుగు రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బెల్లంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య నేన్నెల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సాగర్ గౌడ్ న్యాయవాది జాడి రాజేష్ మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి మాజీ ఉప సర్పంచ్ లు జాడి నారాయణ, లింగంపల్లి రాజం, వేల్పుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ విస్తరణ చేగుర్ రోడ్డు వరకు జరపాలి ఎంపీ డీకే అరుణమ్మ కు వినతి పత్రం అందజేత

**చేగుర్ రోడ్డు టు రైల్వే స్టేషన్ రోడ్డు వరకు ఫ్లై ఓవర్ విస్తరణ జరగాలి.**

**తిమ్మాపూర్ మాజీ ఎంపిటిసి అమడాపురం నరసింహ గౌడ్**



కొత్తూరు, ప్రభాత సూర్య (జూన్ 28) : నిత్యం వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలతో నేషనల్ హైవే 44 రోడ్డు రద్దీగా ఉంటు యూటర్న్ తీసుకునే విధానంలో నిత్యం ప్రమాదాలకు, గురవుతున్న వేళ కేంద్ర రోడ్ రవాణా శాఖ గుర్తించి స్టేషన్ తిమ్మాపూర్ వద్ద ఫ్లైఓవర్ సాంక్షన్ కావడం సంతోషమే అయినప్పటికీ. ఆ ఫ్లై ఓవర్ ను మరికొంత మేర అనగా చేగుర్ రోడ్డు వరకు 800 మీటర్లను పొడిగిస్తే, ఆయా గ్రామాల ప్రజలకు ప్రమాదాల నుంచి తప్పించుకునే మార్గం సులభం అవుతుంది. కన్హా శాంతివనం ధ్యాన కేంద్రం కు దేశ, విదేశాల నుండి రోజుకు వందల సంఖ్యలో వాహనాల్లో వస్తుంటారు. కనుక అందరికీ మేలు జరగాలి అంటే ఫ్లై ఓవర్ మరికొంత ముందుకు సాగాలి. తిమ్మాపూర్ మాజీ ఎంపిటిసి అమడాపురం నరసింహ గౌడ్ అన్నారు. ఫ్లై ఓవర్ ను తిమ్మాపూర్ స్టేషన్ రోడ్డు నుండి చేగుర్ రోడ్డు వరకు నిర్మించాలని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మకు మెమోరండం ఇవ్వడం జరిగింది ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ,కొత్తూరు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు అమడాపురం రణధీర్ గౌడ్ ,మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శి కోస్గి మల్లేష్ ,సీనియర్ నాయకులు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి ,వడ్ల ప్రభాకర్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జీహెచ్ఎంసీ ఆఫీసు వద్ద ఉద్రిక్తత




హైదరాబాద్: నగరంలోని జీహెచ్ఎంసీ ఆఫీసు వద్ద ఉద్రిక్తికర వాతావరణల నెలకొంది. హైదరాబాద్‌లో అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పు పై జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కార్యకర్తలు జీహెచ్ఎంసీ ఆఫీసు వద్దకు భారీ సంఖ్యలో చేరుకుని ధర్నాకు దిగారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి రెండు వైపులా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరనలు చేస్తున్నారు. ఈ నిరసనల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆఫీసులోకి బీఆర్ఎస్ కార్యకర్తలకు అనుమతి నిరాకరించడంతో వారికి, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అనంతరం, ఆఫీసు గేట్లకు తాళం వేసి కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్పొరేటర్లు బైఠాయించి అన్నపూర్ణ క్యాంటీన్ ముద్దు.. ఇందిరమ్మ క్యాంటీన్ వద్దు అంటూ ప్లకార్డుల ప్రదర్శించి నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ..'హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశాం. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్దతి కాదు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారు.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు?. తిమ్మిని బమ్మిని చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం' అని హెచ్చరించారు.

# గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట!




**అమరావతి,:** గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట లభించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా విరమించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలలో జీవీఎంసీ గడువు కావాలని కోరింది. వర్కర్స్ డిమాండ్లను బుధవారం లోపు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. జీవీఎంసీ మాట తప్పితే.. శుక్రవారం నుంచి తిరిగి నిరవధిక సమ్మెకు వెళతాం అని యూనియన్లు హెచ్చరించాయి. తాత్కాలిక సమ్మె విరమణతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తిరిగి విధులకు హాజరుకానున్నారు. సిబ్బంది మొత్తం తమ తమ డ్యూటీలలో చేరేందుకు సిద్దమయ్యారు. పంపింగ్, డిస్ట్రిబ్యూషన్‌కు సమయం పట్టే అవకాశం ఉంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పట్టనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. రెండోరోజు చర్చలు సఫలం అయ్యాయి. విషయం తెలిసిన విశాఖ ప్రజలు ఆనందపడిపోతున్నారు. ఈరోజు సాయంత్రానికి నీరు అందనుంది. పంపింగ్ నుంచి డిస్ట్రిబ్యూషన్ వరకు కార్మికులు విధులు బహిష్కరించి.. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మె కారణంగా విశాఖలోని మూడు లక్షల ఇంటి కులాయిలు సహా పలు కీలక పరిశ్రమలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు 30 గంటలుగా పంపింగ్ ప్రక్రియ స్థంభించిపోవడంతో పలు కాలనీల ప్రజలు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకున్న జీవీఎంసీ.. కార్మికుల డిమాండ్లకు ఒప్పుకుంది. త్వరలోనే డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది.

## హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ

# జులై 5న ప్రతిపక్షాల ర్యాలీ

నాగపూర్ (మహారాష్ట్ర : త్రిభాషా విధానంలో భాగంగా మహారాష్ట్ర ప్రభుత్వం హిందీని రుద్దేందుకు ప్రయత్నిస్తోంది. పాఠశాలల్లో హిందీ భాషను కచ్చితంగా చదివించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ భాషను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం తీసుకోనున్న ఈ నిర్ణయాన్ని ఆ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హిందీ భాషను రుద్దడానికి వ్యతిరేకంగా వచ్చే నెల జూలై 5న ప్రతిపక్ష పార్టీలన్నీ నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ నిరసనల్లో ఎన్‌సిపి (ఎస్‌సిపి), మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్), శివసేన (యుబిటి) నేతలు పాల్గొనున్నట్లు ఎన్‌సిపి (ఎస్‌సిపి) పార్టీ నేత సుప్రియా సూలే శనివారం మీడియాకు వెల్లడించారు. ఈ విషయంపై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడమనేది మాకు చాలా ముఖ్యమైన సామాజిక సమస్య. రాజకీయ సమస్య కాదు. భాషా విద్య అనేది చాలా తీవ్రంగా పరిగణించవలసిన విషయం. నిపుణుల మార్గదర్శకత్వంతో మేము ముందుకు సాగుతాము. మరే ఇతర రాష్ట్రం కూడా ఈ విధంగా చర్యలు తీసుకోలేదు. మహారాష్ట్ర ప్రభుత్వమే ఎందు ఇంత పట్టుదలగా వ్యవహరిస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఒకరిని సంతోషపెట్టడానికి పిల్లల భవిష్యత్తును పాడుచేయలేము. జూలై 5న ర్యాలీ జరుగుతుంది. ఈ మార్చ్‌లో ఎన్‌సిపి పార్టీ పాల్గొంటుంది. విద్య అనేది మనకు చాలా తీవ్రమైన సమస్య. దీనిపై పోరాడతాము' అని ఆమె అన్నారు. కాగా, హిందీ భాషకు వ్యతిరేకంగా శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ వ్యతిరేకించారు. 'మేము ఏ భాషకు వ్యతిరేకం కాదు. హిందీని మేము ఎల్లప్పుడూ గౌరవిస్తాము. మా పార్టీ కూడా అనేక విధాలుగా హిందీని ఉపయోగిస్తుంది. కానీ త్రిభాషా విధానం కింద 4వ తరగతి వరకు మూడవ భాషను హిందీని తప్పనిసరి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పిల్లలపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. ఇది విద్యాపరమైన భాషాపరమైన సమస్య. అన్నీ పార్టీలు కలిసి ఈ సమస్యపై నిరసనలు చేయనున్నాయి. శివసేన (యుబిటి), ఎంఎన్ఎస్ జూలై 6,7 తేదీల్లో వేర్వేరుగా నిరసనలు చేయనున్నాయి. జూలై 5న అన్నీ పార్టీలు ఉమ్మడిగా నిరసనలకు పిలుపునిచ్చాయి' అని ఆయన అన్నారు.

# విద్యుత్ షాక్ ప్రమాదానికి గురైన నవీన్ కుమార్ నాయక్ కు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

అందించిన వందేమాతరం టీమ్...



తనకల్లు జూన్28(ప్రభాత సూర్య: తనకల్లు మండల పరిధిలోని దేవలంతాండాకు చెందిన కొర్ర వెంకటరమణ నాయక్ కుమారుడైన నవీన్ కుమార్ నాయక్ గత నెల విద్యుత్ షాక్ ప్రమాదానికి లోనై తన ఎడమ చేతిని తొలగించడం జరిగింది.మరియు అతని యొక్క శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి ఆ విషయం వందేమాతరం టీం దృష్టికి తీసుకురాగా శనివారం వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు వందేమాతరం టీం కి చెందిన తమ్మిశెట్టి రవీంద్ర మరియు కొండ్ల రమేష్ మరియు కొండ్ల భాస్కర్ సంకు వెంకటరమణ బాగేపల్లి అశోక్, నవీన్ బాలు, షాకీర్ మరియు టీం సభ్యులు సహాయం చేయడం జరిగింది.

# మేడిన్ ఇండియా ఎలక్ట్రానిక్స్

## 2023-24లో రూ. 9.5 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి

## తొమ్మిదేళ్లలో అయిదు రెట్లు దూసుకెళ్లిన పరిశ్రమ

## మనం వినియోగిస్తున్న ఫోన్లలో 99% భారత్‌లో తయారీ

## విడిభాగాల తయారీకి రూ.22,919 కోట్ల పీఎల్ఐ పథకం



ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ చాలా పురోగతి సాధించింది. దశాబ్దంలో వచ్చిన మార్పును చూస్తే ఔరా అనిపించాల్సిందే. ఇందుకు స్మార్ట్‌ఫోన్స్‌ను ఉదాహరణగా చెప్పవచ్చు. యాపిల్ ఫోన్లూ భారత్‌లో రూపుదిద్దుకుంటున్నాయి. 2014లో దేశంలో వినియోగించిన ఫోన్లలో 30 శాతంలోపు దేశీయంగా అసెంబుల్ అయితే.. 2024 వచ్చే సరికి ఇది 99 శాతం దాటిందంటే ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత దూకుడును అర్థం చేసుకోవచ్చు. ఉపకరణాల తయారీలో వినియోగించే విడిభాగాలను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా 'ఎలక్ట్రానిక్స్ హబ్'గా అవతరించే దిశగా భారత్ దూసుకుపోతోంది.

### ఏటా కొత్త మైలురాళ్లు..

మొబైల్ ఫోన్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్.. ఇలా విభాగం ఏదైనా తయారీపరంగా భారత్‌లో ఏటా కొత్త మైలురాళ్లు నమోదవుతున్నాయి. దేశంలో తయారైన ఎలక్ట్రానిక్స్ విలువ 2014-15లో రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంటే 2023-24 నాటికి ఐదురెట్లు పెరిగి రూ. 9.5 లక్షల కోట్లకు చేరుకోవడం ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారత్‌లో జరుగుతున్న పురోగతికి నిదర్శనం. అయితే మొబైల్ ఫోన్ల అసెంబ్లింగ్ కొత్త రికార్డులకు ప్రధానంగా రూ. 1.9 లక్షల కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కారణం. 2024-25లో భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు రూ. 2 లక్షల కోట్లు దాటాయి. ఎలక్ట్రానిక్స్ తయారీలో వినియోగించే విడిభాగాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు పీఎల్ఐ పథకం ప్రకటించడం ఈ రంగంలో పెద్ద అడుగు పడినట్టు అయింది.

### ఈసీఎంఎస్‌తో ఊతం..

విడిభాగాల తయారీ కంపెనీలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ. 22,919 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకం (ఈసీఎంఎస్) ప్రారంభించింది. ఈ పథకం 2031-32 వరకు కొనసాగుతుంది. కెమెరా మాడ్యూల్స్, డిస్‌ప్లేలు, మల్టీ లేయర్ పీసీబీలు సహా వివిధ విడిభాగాల తయారీని ప్రోత్సహించనుంది. రూ. 59,350 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, రూ. 4.5 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి సాధించడం, కొత్తగా 91,600 మందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి ఇప్పటికే 70 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 80% చిన్న, మధ్యతరహా కంపెనీలు ఉన్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్ వంటి పెద్ద కంపెనీలు సైతం దరఖాస్తు చేసిన కంపెనీల జాబితాలో ఉన్నాయని సమాచారం.

### అసెంబ్లింగ్‌ను మించితేనే..

ప్రపంచ తయారీ కేంద్రంగా భారత్ ఎదగాలంటే విడిభాగాల తయారీలో దూసుకుపోవాలి. అసెంబ్లింగ్‌కు పరిమితం కాకుండా తయారీ దిశగా అభివృద్ధి చెందాలన్నది నిపుణుల అభిప్రాయం. మొబైల్ ఫోన్లను తయారు చేయడానికి దేశీయంగా ఉన్న ఎలక్ట్రానిక్ తయారీ సేవలు లేదా కాంట్రాక్ట్ తయారీ కంపెనీలు కెమెరాలు, డిస్‌ప్లేలు, హై-ఎండ్ బ్యాటరీ ప్యాక్‌లు, సెమీకండక్టర్లు, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల వంటి కీలక భాగాల దిగుమతులపై ఆధారపడుతున్నాయి. ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులైన స్మార్ట్ టీవీలు, సీసీటీవీ కెమెరాలు, కంప్యూటర్లు, వేరబుల్స్, హియరబుల్స్‌ను సైతం దిగుమతి చేసుకున్న విడిభాగాలతోనే అసెంబుల్ చేస్తున్నారు. విడిభాగాలు ఇప్పటికీ చైనా, కొరియా, తైవాన్ నుంచి ప్రధానంగా సరఫరా అవుతున్నాయి. ఎలక్ట్రానిక్స్ విడిభాగాల విలువలో దిగుమతుల వాటా ఏకంగా 85-90% ఉందని ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# దారి మరిచిన ఎస్‌సీవో!




ఆర్భాటంగా ఏర్పడటం, ఘనంగా లక్ష్యాలు చాటుకోవటం, కీలక సమయాల్లో మొహం చాటేయటం ప్రాంతీయ సహకార సంస్థలకు అలవాటుగా మారింది. సంక్షుభిత ప్రపంచంలో సమస్యలు రావటం సహజమే అయినా, దేశాల మధ్య తలెత్తే విభేదాలు అలాంటి సంస్థల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఆ సంస్థల వల్ల ఉద్రిక్తతలు ఉపశమిస్తాయనుకోవటం అమాయకత్వమని రుజువు చేస్తున్నాయి. సరిగ్గా 24 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన షాంఘై సహకార సంస్థ (ఎస్-సీవో) అవస్థ అలాగే ఉంది. ఆ సంస్థ రక్షణ మంత్రుల స్థాయి శిఖరాగ్ర సదస్సు రెండు రోజులు జరిగి గురువారం చైనాలోని చింగ్‌దావ్‌లో ముగిశాక విడుదల కావాల్సిన ఉమ్మడి ప్రకటన భారత్ కారణంగా మూలన పడింది. ఆ ప్రకటనపై సంతకం చేసేందుకు మన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించటంతో చేసేదేమీ లేక ఉమ్మడి ప్రకటన ఆలోచనే విరమించుకున్నారు. ఈ సదస్సుకు మన దేశంతోపాటు చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాన్, కిర్గిజ్ రిపబ్లిక్, కజఖ్‌స్తాన్ తదితర దేశాల రక్షణమంత్రులు హాజర య్యారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం ఎలా అనే అంశంపై సదస్సు జరిగింది. ఎస్‌సీవో 2001లో షాంఘైలో ఏర్పడినప్పుడు అది అందరిలో ఆశలు రేకెత్తించింది. ఎందుకంటే మధ్య ఆసియా దేశాల భద్రత, అభివృద్ధిపైనే ప్రధానంగా కేంద్రీకరిస్తామని సంస్థ తెలిపింది. భారత్, చైనాల మధ్య ఏనాటి నుంచో సరిహద్దు వివాదాలున్నాయి. ఇక పాకిస్తాన్ నాలుగు దశా బ్దాలుగా సరిహద్దు చొరబాట్లను ప్రేరేపిస్తూ ఉగ్రవాద ఘటనలకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎస్‌సీవో వల్ల చైనా, పాక్‌లతో ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందన్న ఆశ ఉండేది. 2005 నుంచి మన దేశం పరిశీలక హోదాలో సదస్సులకు హాజరవుతూ వచ్చింది. 2017లో రష్యా అధినేత పుతిన్ చొరవతో భారత్ పూర్తి స్థాయి సభ్యదేశమైంది. కానీ, సభ్య దేశాల వ్యవహార శైలి దేని దారి దానిదే! ఎస్‌సీవో స్థాపనలో కీలక పాత్ర పోషించిన చైనాయే 2020 జూన్‌లో వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ)వద్ద చొరబాటు యత్నం చేసింది. చైనా సైన్యం రాళ్లతో, కర్రలతో, రాడ్లతో దాడి చేసి 21 మంది మన జవాన్ల ప్రాణాలు తీసింది. అంతకుముందూ, ఆ తర్వాతా చైనా తీరు అదే. తాజా శిఖరాగ్ర సదస్సులో విభేదాలకు దారితీసిన అంశం ఆశ్చర్యం కలిగిస్తుంది. మొన్న మార్చిలో పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మిలిటెంట్లు జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేసి పలువురు పాక్ సైనికులను హతమార్చారు. పాక్ సైన్యం కూడా ప్రతీకార దాడికి దిగి ఆ ఘటనలో పాల్గొన్న మిలిటెంట్లలో అత్యధికుల్ని కాల్చిచంపింది. ఆ మరుసటి నెలలో కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో పాక్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు నిరాయుధులైన పర్యాటకులపై దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ రెండు దాడుల్లో కేవలం బలూచిస్తాన్ ఘటనను ఉమ్మడి ముసాయిదా ప్రకటన ప్రస్తావించి పెహల్‌గామ్‌ను మినహాయించింది. ఆ ఉదంతం తర్వాత మన దేశం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయటం, పాక్ సైన్యం దాడుల్ని తిప్పికొట్టడానికి వారి వైమానిక స్థావరాలను ధ్వంసం చేయటం పతాక శీర్షికలకెక్కాయి. ఆ ఘటనల పరంపర జరిగి నిండా నెల్లాళ్లు కాకుండానే ఎస్‌సీవో ఎలా మరిచి పోతుంది? చైనా, పాక్‌ల మధ్య సాన్నిహిత్యం ఉంది గనుక ఆ దేశం చెప్పి నట్టల్లా ఆడి ఉమ్మడి ప్రకటన రూపొందించటం, దానిపై మన దేశం సంతకం చేయాలని కోరుకోవటం తెలివితక్కువతనం కాదా? అసలు ఇలాంటి తీరుతెన్నులు సమష్టి తత్వాన్ని దెబ్బ తీస్తాయన్న స్పృహ ఉండొద్దా? ఎస్‌సీవో స్థాపించిన కాలంకన్నా ఇప్పుడు ప్రాంతీయంగా సవాళ్లు ఎన్నో రెట్లు పెరిగాయి. ఉగ్రవాదం వల్ల ఈ ప్రాంత శాంతికీ, భద్రతకూ ముప్పు ఏర్పడుతోంది. దేశాల మధ్య పరస్పరం అవిశ్వాసం కూడా గతంతో పోలిస్తే ఎంతగానో పెరిగింది. ఈ సమయంలో ఎస్-సీవో వంటి సంస్థ ఈ సమస్యలకు అర్థవంతమైన పరిష్కారం ఆలోచించాలి. కానీ జరిగిందంతా వేరు. ఈ సదస్సులో ప్రసంగించిన రాజ్‌నాథ్ సింగ్ అన్నట్టు రాజ్యేతర శక్తుల వల్లా, ఉగ్రవాద ముఠాల వల్లా ప్రమాద కరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి వెనకున్న దేశాలు ఆ పరిస్థితుల పర్యవసానాలను ఎదుర్కొని తీరాలని కూడా ఆయన అన్నారు. రాజ్‌నాథ్ ప్రసంగంలో పెహల్‌గామ్, 'ఆపరేషన్ సిందూర్' ప్రస్తావనకొచ్చాయి. అయినా ముసాయిదా ప్రకటన వాటిని మరిచినట్టు నటించింది. ఎస్‌సీవోను సభ్యదేశాలు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి తప్ప సమష్టిగా అడుగులేయాలన్న సంకల్పం ప్రదర్శించటం లేదు. ఈ సంస్థ చాటున తన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ)నూ, పలుకుబడినీ పెంచుకోవటమే చైనా ఎజెండా. సంస్థను మధ్య ఆసియా దేశాలకు మించి విస్తరింప జేయాలన్న ఉద్దేశంలోని ఆంతర్యం కూడా అదే. ఇక రష్యాకు ప్రధానంగా పాశ్చాత్య దేశాలతో లడాయి ఉంది. వాటిని ఎదుర్కొనటానికి సంస్థ ఎంతో కొంత తోడ్పడుతుందన్న ఆశ ఉంది. ఎస్‌సీవోను చిత్తశుద్ధితో నిర్వహిస్తే ఈ ప్రాంత దేశాలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎస్‌సీవో వాటా 23 శాతం. ప్రపంచ జనాభాలో వాటా 42 శాతం. సంస్థ పెట్టినప్పుడు సభ్య దేశాలమధ్య సైనిక సహకారం, నిఘా నివేదికల్ని పంచుకోవటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటం, విద్య, ఇంధనం, రవాణా రంగాల్లో సహకరించుకోవటం వంటి ఉద్దేశాలున్నాయి. కానీ ఇవన్నీ మరిచి ముఠాలు కట్టి నచ్చినవారికి అనుకూలంగా వ్యవహరించదల్చుకుంటే ఇలాంటి సంస్థలెందుకు? ఈ గంభీరమైన లక్ష్య ప్రకటనలెందుకు? అందుకే ఎస్‌సీవో తీరు మారాలి.

# నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే - నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరపున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయుధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ముమ్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఊదరగొడుతున్న నాటో... ఆ భయాందోళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జిగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

# విజయనగరం ఉగ్రకుట్ర కేసు ఎన్ఐఏకు బదిలీ!





**అమరావతి,:** విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి నుంచి సేకరించిన ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ సహాయంతో పేలుళ్లకు సిరాజ్ ప్లాన్ చేశాడు. ఇమ్రాన్ పంపిన డబ్బులతో సిరాజ్ పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు.

# అధ్యక్ష పదవి ఆషామాషీ కాదు.. చాలా ప్రమాదకరం.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్ష పదవిలో ఉండటం చాలా ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కారు రేసింగ్, బుల్ రైడింగ్ లాగే.. అధ్యక్ష పదవిలో ఉన్నవాళ్లకు కూడా చావు ఎప్పుడు ఎదురవుతుందో చెప్పలేమన్నారు. ఈ విషయం గురించి తనకు ఎవరైనా ముందే చెప్పుంటే.. అసలు ఈ రేసులో ఉండేవాడిని కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతేడాది ఎన్నికల ప్రచారం సందర్భంగా జరిగిన హత్యాయత్నం ఘటనను గుర్తుచేసుకున్నారు. ఇక పలు దేశాలపై విధించే సుంకాల విషయంలో కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుంకాలపై నిర్ణయం తీసుకోవడానికి అమెరికాకు చాలా వెసులుబాటు ఉందని చెప్పారు. సుంకాలను తిరిగి విధించడానికి జులై 9 గడువును ఇప్పుడే నిర్ణయించలేమని చెప్పుకొచ్చారు. ఇక కెనడాతో వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్టు ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చాక పలు దేశాలపై భారీగా టారిఫ్‌లు విదించారు. అయితే ఆయా దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో టారిఫ్‌లపై 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ గడువు జులై తొమ్మిదో తేదీతో ముగియనుంది. జూలై 9 తర్వాత ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు..



**హైదరాబాద్, :** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు వెలుగులోకి వస్తున్నాయి. 2022 ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో కేసీఆర్ ఆడియోలు రిలీజ్ చేశారు. కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియోలపై సిట్ బృందం దర్యాప్తు చేస్తుంది. కేసీఆర్ ప్రెస్ మీట్ కి ముందు.. ఆ తర్వాత ప్రగతి భవన్ లో రిలీజ్ చేసిన ఆడియో రికార్డింగులు ఎక్కడి నుంచి వచ్చాయనే కోణం లో విచారణ కొనసాగిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే కాల్స్ రికార్డ్ చేసినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. అయితే, కేసీఆర్ ప్రెస్ మీట్ లో విడుదల చేసిన పెన్ డ్రైవ్ పై సిట్ అధికారులు దృష్టి పెట్టారు. ఏ సర్వర్ నుంచి ఆడియోలు పెన్ డ్రైవ్ లోకి వచ్చాయనే వివరాలను సేకరిస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, పైలెట్ రోహిత్ రెడ్డిలను ప్రలోభాలకు గురి చేసి బేరసారాలు ఆడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. ఆడియోలు అన్ని ఫోన్ ట్యాపింగ్ ద్వారానే వచ్చినట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. కేసీఆర్ మీడియాకు ఇచ్చిన పెన్ డ్రైవ్ లను సేకరిస్తున్నారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్.. అందుబాటులోకి రానున్న మరో ఫ్లై ఓవర్..



**హైదరాబాద్, :** హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు సమయం ఆదా చేయడానికి నిర్మించిన మరో ఫ్లైఓవర్ నేటి (జూన్ 28) నుంచి అందుబాటులోకి రానుంది. పీజేఆర్ ఫ్లైఓవర్ ఇవాళ సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే మాదాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి వెళ్లడానికి మార్గం ఈజీ అవుతుంది. ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి ఆస్కారం ఉంది. అయితే, ప్రారంభానికి సిద్ధమైన కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు నిర్మించిన శిల్పా లే అవుట్ ఫేజ్ 2 ఫ్లై ఓవర్ ఇది. ఇకపై ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. అయితే, 182.75 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లైన్ల ఫ్లైఓవర్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. రెండు ఫ్లైఓవర్ల మీదుగా మూడో లెవెల్ ఫ్లై ఓవర్ ను అందుబాటులోకి వచ్చింది. ఈ ఫ్లైఓవర్ కు దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పీజేఆర్ పేరుతో నామకరణం చేశారు.

# ‘మత్తు వదలరా.. నిద్దుర మత్తు వదలరా...



‘మత్తు వదలరా.. నిద్దుర మత్తు వదలరా.. ఆ మత్తులోన పడితే గమ్మత్తుగ చిత్తవుదురా’ అన్నారో సినీ కవి. అప్పట్లో ఆయన నిదుర మత్తు గురించే చెప్పారు. కానీ ఇప్పుడు అనేక రకాల ‘మత్తు పదార్థాలు’ మన జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలు తెలంగాణలో విచ్చలవిడిగా దొరుకు తున్నాయి. పాన్ డబ్బాలు మొదలుకుని ఫైవ్ స్టార్ హోటల్ వరకూ ఎక్కడ పడితే అక్కడ ఇవి అందుబాటులో ఉండటం కలవరపరిచే అంశం. గతంలో పబ్బులు, క్లబ్బుల్లో, అసాంఘీకశక్తులు, మాఫియా ఏరియాల్లో వీటిని పట్టు కున్నారనే వార్తలను వినేవాళ్లం. కానీ ఇప్పుడు విశ్వవిద్యాలయాలు, కళాశాలల చుట్టుపక్కల ఇవి రాజ్యమేలుతుండటం అత్యంత ఆందోళనకరం. ఇంటర్, పదో తరగతి చదివే పిల్లలు కూడా వీటి బారిన పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ లెక్కల ప్రకారం గత ఫిబ్రవరి నుంచి మే వరకు నాలుగు నెలల కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఈ ఏడాది ఏప్రిల్ వరకు ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్స్ డ్రగ్స్ సైకో ట్రాఫిక్ సబ్‌స్టాన్సెస్) కింద 1,531 కేసులు నమోదయ్యాయి. ఇందుకు సంబంధించి 2,666 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 8,387 కిలోల గంజాయిని, 845 గంజాయి మొక్కలను, 32 కిలోల ఆల్ఫ్రజోలంను పట్టుకున్నారు. ఇవిగాక 16.22 కిలోల హాషీష్ ఆయిల్, 1.1 కిలోల గంజాయి ఆయిల్, 6.35 కిలోల ఓపీఎం, 683.81 గ్రాముల ఎండీఎంఏతోపాటు 75 ఎల్‌ఎస్‌డీ బ్లాస్ట్స్, ఇతర నిషేధిత పదార్థాలను పట్టుకున్నారు. మొత్తం 710 వాహనాలను సీజ్ చేశారు. హైదరాబాద్‌లోని ధూల్‌పేటలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా 111 కేసులు నమోదు చేసి 456 కిలోల గంజాయిని పట్టుకున్నామన్నది అధికారిక వర్గాల లెక్క. ఈ గణాంకాలను బట్టి మన రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు ఎంతగా వినియోగమవుతున్నాయో, తద్వారా యువత జీవితాలు ఏ మేరకు చిత్తవుతున్నాయో విదితమవుతున్నది. ఇంతటి భయానక పరిస్థితుల్లో ఉన్న తెలంగాణను కాపాడుకోవటం, యువతను దాన్నుంచి బయట పడేయటం ప్రభుత్వ బాధ్యత. ఇదే సమయంలో అసలు మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు ఈడ్రగ్స్‌లో ఎక్కువ భాగం ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి? ఎలా సరఫరా అవుతున్నాయి? అనేది పరిశీలించాల్సిన అంశం. అప్పుడే సమస్యకు మూలాలు, పరిష్కా రాలు దొరుకుతాయి. దేశంలోని అనేక ప్రాంతాలకు గుజరాత్‌లోని పోర్టుల నుంచే ఈ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నాయనేది పోలీస్ డిపార్టుమెంటు చెప్పే వివరణ. అక్కడున్న పోర్టుల్లో అత్యధిక భాగం అదానీకే చెందినవే. ఇది బహిరంగ రహస్యం. అయినా కేంద్ర ప్రభుత్వం, దాని నిఘా విభాగాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తుండటం అత్యంత శోచనీయం. మోడీ సర్కారుకు, అదానీ కంపెనీలకు ఉన్న బలమైన బంధానికి ఇది అసలు సిసలు ఉదాహరణంటూ ఉన్నతాధికారవర్గాలు చెబుతుండటం గమనార్హం. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ సైతం తాజాగా డ్రగ్స్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సినీ నటులు రాంచరణ్ తేజ, విజరు దేవరకొండ తదితర సెలబ్రిటీలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ యువతకు మంచి సందేశమిచ్చారు. ఇంతవరకూ ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. కానీ ఇది మాత్రమే సరిపోదు. రాష్ట్రంలోకి డ్రగ్స్ ఎక్కడెక్కడి నుంచి వస్తున్నాయో పరిశీలించాలి. ముఖ్యంగా గుజరాత్ నుంచి వచ్చే మత్తు పదార్థాలను నిఘాపెట్టి, వాటిని నియంత్రించాలి. పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు వాటి బారిన పడకుండా నిరోధించాలి. ఇందులో భాగంగా చిన్నతనం నుంచే ప్రతీ స్కూల్, కాలేజీలో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలి. ప్రతీయేటా విధిగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలి. గతేడాది కేరళ ప్రభుత్వం ఇదే రకమైన కార్య చరణను ప్రకటించి అమలు చేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ క్యాంపెయిన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రతీ పాఠశాల, కళాశాలలో ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేసి, ఆయన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతోపాటు, వాటికి దూరంగా ఉండేందుకు విద్యార్థులు, యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సీఎం వివరించారు. ఈ కార్యక్రమాన్ని దాదాపు నెలరోజుల పాటు కొనసాగించారు. అలాంటి ప్రక్రియే ఇప్పుడు తెలంగాణలోనూ జరగాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి.

# అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం



భారత అంతరిక్ష చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలైంది. విశ్వవినువీధుల్లో దేశ కీర్తిపతాక రెపరెపలాడే మధురఘట్టం ఆవిష్కృతమైంది. కోట్లమంది భారతీయుల ఆకాంక్షలు, శుభాశీస్సులను గుండెల నిండా నింపుకొని మన వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసిలోకి పయనమయ్యారు. ఆయనతో కలిసి మరో ముగ్గురు వ్యోమగాములను తీసుకుని యాక్సియం-4 నింగిలోకి దూసుకెళ్లింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బుధవారం రోదసిలోకి బయల్దేరారు. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విజయవంతంగా అంతరిక్షంలోకి వెళ్లింది. కొద్ది క్షణాల తర్వాత రాకెట్‌నుంచి వీరి క్యాప్సుల్ విడిపోయి ఐఎస్ఎస్ దిశగా ప్రయాణం కొనసాగించింది. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ ‘యాక్సియం స్పేస్’ ఈ మిషన్‌ను చేపట్టింది. భారత రోదసి పరిశోధన సంస్థ (ఇస్రో), అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఇఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహించాయి. అంతరిక్షంలో ఆయనను ‘శుక్స్’గా పిలవనున్నారు. వీరు 28 గంటల ప్రయాణం తర్వాత భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్-ఎస్)చేరుకుంటారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీరి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం అవుతుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని నరేంద్ర మోడీ పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటిస్తారు. ఈ ప్రయాణం ద్వారా శుభాంశు గడించే అనుభవం.. 2027లో చేపట్టే స్వీయ మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఉపయోగపడుతుందని ఇస్రో చెబుతోంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు ఇస్రో తరపున ఏడు ప్రయోగాలు నిర్వహిస్తారు. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో ఉంది. భారరహిత స్థితి వల్ల ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని శోధిస్తారు. నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొంటారు. మొత్తం మీద యాక్సియం-4 వ్యోమగాములు 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. తద్వారా ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో అత్యధిక సంఖ్యలో ప్రయోగాలు చేపట్టినట్లవుతుంది. ఈ ప్రయోగంతో 41 ఏళ్ల తర్వాత మన వ్యోమగామి ఒకరు రోదసిలో భారరహిత స్థితిలో తేలియాడబోతున్నారు. అంతకు ముందు 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ కార్యక్రమం కింద సోయుజ్ టి-11 వ్యోమనౌకలో రాకేశ్‌శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఆ తర్వాత భారత పౌరుడొకరు రోదసియానం చేయడం మళ్లీ ఇప్పుడే. వ్యోమనౌకలోకి వెళ్లడానికి ముందు శుభాంశు తనకు ఎంతో ఇష్టమైన పాటను విన్నారు. గతేడాది విడుదలైన ‘ఫైటర్’ సినిమాలోని ‘వందేమాతరం’ అనే పాట శుభాంశు శుక్లాకు చాలా ఇష్టమట. అందుకే, రోదసిలోకి వెళ్లేముందు ఈ పాటనే ఆయన విన్నారు. ‘విజయం అనేది ప్రతి భారతీయుడి నరనరాల్లో ఉంటుంది. మన పరాక్రమానికి శత్రువు కూడా సెల్యూట్ చేస్తాడు’ అంటూ సాగే ఈ పాట దేశభక్తిని రగిలిస్తుంది. ప్రముఖ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ రూపొందించిన ‘ఫైటర్’ సినిమాలో బాలీవుడ్ నటీనటులు హృతిక్ రోషన్, దీపికా పదుకొణె, అనిల్‌కపూర్ తదితరులు నటించారు. బంకింగ్ చంద్ర ఛటర్జీ రాసిన లిరిక్స్‌ను రీమిక్స్ చేసి రూపొందించిన ‘వందేమాతరం’ పాటను విశాల్ దద్లానీ పాడారు. సాధారణంగా వ్యోమగాములు రోదసియాత్ర చేపట్టే ముందు వారికి ఇష్టమైన సంగీతం వినడం నాసాలో కొంతకాలంగా వస్తోన్న ఆనవాయితీ. ఎలాంటి కంగారుపడకుండా మిషన్‌పై దృష్టిపెట్టేందుకు ఇలా మ్యూజిక్ వింటారు. ఒత్తిడిని తగ్గించేందుకు సంగీతం శక్తిమంతమైన సాధనం అని పలు అధ్యయనాల్లోనూ తేలిన సంగతి తెలిసిందే. ‘భారత్ మళ్లీ అంతరిక్షంలోకి వస్తోంది, జై హింద్!’ అంటూ భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తన చారిత్రక అంతరిక్ష యాత్రకు ముందు ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లనున్న తొలి భారతీయుడిగా, అంతరిక్షంలో అడుగుపెట్టనున్న రెండో భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించనున్నారు. ఈ సందర్భంగా శుక్లా తన భార్య కామ్నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. ‘నా అద్భుతమైన భాగస్వామి కామ్నాకు ప్రత్యేక ధన్యవాదాలు. నువ్వు లేకుండా ఇదంతా సాధ్యమయ్యేది కాదు. అంతకన్నా ముఖ్యంగా దీనికి ఏ విలువా ఉండేది కాదు’ అని ఆయన పేర్కొన్నారు. గాజు గోడకు చెరోవైపు ఉండి వీడ్కోలు చెప్పుకుంటున్న ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. యాక్సియమ్ స్పేస్ సంస్థ, నాసా, స్పేస్‌ఎక్స్‌ల సహకారంతో ఈ యాత్రను నిర్వహిస్తోంది. ఈ యాత్రలో విభిన్న దేశాలకు చెందిన అంతర్జాతీయ సిబ్బంది పాలుపంచుకుంటున్నారు. వాణిజ్య, ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ఈ యాత్రలో శుభాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరించనుండగా, అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కి-విస్నియెస్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు మిషన్ స్పెషలిస్టులుగా ఈ బృందంలో ఉన్నారు.

# యుద్ధభూముల్లో జీవితపోరాటం



బాంబుల దాడులు, సైనిక బలగాల కవాతు విన్యాసాలు, సైరన్ల హెచ్చరికలు, నగరాల విధ్వంసాలు.. ఇలాంటి అత్యంత భయానక వాతావరణంలోనూ తమ జీవనపోరాటం కోసం ఆరోగ్య సంరక్షకులుగా, నిర్మాణాల కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ఎందరో భారతీయులు గత కొన్నేళ్లుగా మనుగడ సాగిస్తున్నారు. అక్కడి యూనివర్శిటీల్లోనూ ఎందరో భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య కొన్ని రోజులపాటు యుద్ధం బీభత్సంగా సాగింది. ప్రవాస భారతీయులను స్వదేశానికి రప్పించాలన్న బాధ్యతతో భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధు పేరుతో అక్కడి భారతీయులను తరలించడం ప్రారంభించింది. పొరుగు దేశాలైన శ్రీలంక, నేపాల్ వాసులకు కూడా ఆపరేషన్ సింధు సహకరిస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుంచి 2858 మందిని, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని కేంద్ర ప్రభుత్వం రప్పించ గలగడం హర్షించదగిన చొరవే. అయితే గత కొన్నేళ్లుగా ఆ దేశాల్లో వివిధ వృత్తులు, ఉద్యోగాలు చేస్తూ బతుకుతున్న వారు మాత్రం తిరిగి భారత్‌కు రావడానికి ఇష్టపడడం లేదు. దేశాల యుద్ధం కన్నా తమ జీవన పోరాటం ముఖ్యమన్న అభిప్రాయం వారిలో కనిపిస్తోంది. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదుగుతున్న భారత్‌లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కొందరు ఆ దేశాలే తమ జీవనోపాధికి గమ్యస్థానాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. భారత ప్రభుత్వానికి ఇదో పెద్ద సవాలు. దేశంలో పౌరుల భద్రతకు ఢోకా లేదని, ఇతరత్రా సహకారం లభిస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీలు ఉంటున్నా దాని ప్రభావం ఎంతవరకు పనిచేస్తుందో ప్రశ్నార్థకం. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కేవలం 10 నుంచి 12 శాతం మంది మాత్రమే స్వదేశం భారత్‌కు తిరిగి వస్తున్నారని ఇజ్రాయెల్‌లోని ప్రవాస భారతీయ ప్రతినిధులు చెబుతున్నారు. ఇజ్రాయెల్‌లో 15,000 మంది భారతీయులు ఆరోగ్య సంరక్షకులుగా ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు చెందినవారే. ఇజ్రాయెల్‌లో తెలంగాణ ఆరోగ్య సంరక్షకులు నెలకు రూ. 1,50,000 వరకు సంపాదిస్తున్నారు. ఆహారం, వసతి తదితర సౌకర్యాలు వీరికి ఉచితంగా లభిస్తున్నాయి. ఇటువంటి సౌకర్యాలు స్వదేశం భారత్‌లో తమకు లభిస్తాయా? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ‘సంఘర్షణ అన్నది తమకు కొత్తేమీ కాదు. హమాస్, హెజ్బొల్లా, హౌతీస్ ఇలా ఎన్నో ఉగ్రవాద గ్రూపుల నుంచి నిత్యం తమకు సంఘర్షణలు ఎదురవుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్ ఐరన్‌డ్రోమ్ మమ్మల్ని నిత్యం రక్షిస్తోంది. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, అపార్టుమెంట్లు ఇలా ప్రతిచోట భూగర్భ బంకర్లు ఉన్నాయి. అందువల్ల మా భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదు’ అన్న నమ్మకం ప్రవాస భారతీయుల్లో కనిపిస్తోంది. ఇక విద్యార్థుల చదువుల విషయానికొస్తే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో చదువులకయ్యే ఖర్చు భారత్‌తో పోలిస్తే చాలా తక్కువ. ఒక్క ఇరాన్‌లోనే 4000 మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. వీరిలో సగానికి సగం మంది కశ్మీర్ విద్యార్థులే. భారత్‌లో ఎంబిబిఎస్ సీటు ప్రైవేట్ కాలేజీల్లో సంపాదించాలంటే రూ. కోటి వరకు ఖర్చు పెట్టవలసివస్తుంది. అదే ఇరాన్‌లో మొత్తం ఎంబిబిఎస్ కోర్సుకు రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. దీనికి కారణం ఇరాన్‌లో యూనివర్శిటీలకు అక్కడి ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోంది. 2023 లో భారత్ ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం ఫలితంగా నిర్మాణ రంగం, నర్సింగ్‌లో భారత కార్మికుల కోటా పెరిగింది. నెలవారీ వేతనాలు రూ. లక్ష దాటాయి. దీనికి తోడు వైద్య బీమా వంటి సౌకర్యాలు లభిస్తున్నాయి. ఇటువంటి ప్రయోజనాలు భారత్‌లో లభిస్తాయని ఊహించడం కష్టమే. ఇదిలా ఉండగా యుద్ధం జరిగే ప్రాంతాల్లో ఉద్యోగాలు, వృత్తులు చేయడం ప్రాణాలతో చెలగాటం. కానీ దీనికి ప్రవాసీయులు భయపడడం లేదు. పైగా యుద్ధం జరిగే చోట పనులు చేస్తే తమకు ఎక్కువ ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. స్వదేశంలో లభించే ఆదాయం కన్నా ఏడాదిలో ఐదు రెట్లు ఆదాయం సంపాదించవచ్చని అంటున్నారు. యుద్ధాల బాధితులమని వారు ఆవేదన చెందడం లేదు. అలా తమను గుర్తించవద్దని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి ప్రవాస భారతీయుల్లో అనేక మంది ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన వారే కావడం గమనార్హం. స్వదేశంలో తమకు తగిన వేతనాలు ఎక్కువగా లభిస్తాయన్న ఆశ వారిలో కలగడం లేదు. అందుకే ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధోన్మాద దేశాలైనప్పటికీ, తమ బతుకులకు ఆసరా కల్పించే దేశాలన్న నమ్మకం వారిలో కనిపిస్తోంది. ఇక భారతీయులను తరలించే రిస్కు ఆపరేషన్లు కూడా వారికి కొత్తేమీ కాదు. 2023 ఏప్రిల్ మే నెలల్లో 3000 మంది కన్నా ఎక్కువ మంది భారతీయులు సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరీ ద్వారా విమానాల్లో భారత్‌కు తరలి వచ్చారు. అంతకు ముందు 1990లో మొదటి గల్ఫ్ యుద్ధంలో భారతీయులను తరలించడం జరిగింది. 2015 లో యెమెన్ నుంచి ఆపరేషన్ రాహత్ పేరున, అలాగే 2022లో ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తరలించే ప్రయత్నాలు జరిగాయి. యుద్ధభూముల్లో వ్యక్తిగత భద్రత కన్నా ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమం ప్రాధాన్యాలుగా ఉంటున్నాయి. పొరుగున ఉన్న గాజాలో యుద్ధ భయానక సంఘటనలు, పౌరుల మరణాలు, విధ్వంసాలు ఎక్కువగా సాగుతున్నప్పటికీ, అవేవీ వీరు పట్టించుకోవడం లేదు. యుద్ధవ్యూహాల కన్నా మనుగడ వ్యూహాలే ముఖ్యం అన్న లక్ష్యం వీరిని యుద్ధభయం లేకుండా ముందుకు నడిపిస్తోంది.

# ఇన్ఫినిక్స్ పవర్‌ఫుల్ 5G స్మార్ట్‌ఫోన్..
# రూ.12 వేలకే అదిరిపోయే ఫీచర్లు... ఫోన్ ఏముంది రా బాబు !






ఇన్ఫినిక్స్ నుంచి త్వరలోనే కొత్త 5G స్మార్ట్‌ఫోన్ ఇన్ఫినిక్స్ నోట్ 50X 5Gను భారతదేశంలో విడుదల చేయబోతోంది. ఈ ఫోన్ మార్చి 27న మార్కెట్‌లోకి రానుంది. ఇప్పటికే కొన్ని ముఖ్యమైన వివరాలు లీక్ అయ్యాయి. ఈ మోడల్ కోసం ఇన్ఫినిక్స్ ప్రత్యేక మైక్రోసైట్‌ను రూపొందించింది. అందులో ఫోన్ డిజైన్, బ్యాటరీకి సంబంధించిన సమాచారం అందించబడింది. ఇప్పుడు ఫోన్ విశేషాలు తెలుసుకుందాం.

ఇన్ఫినిక్స్ నోట్ 50X: ధర..

ఈ స్మార్ట్‌ఫోన్ ధర ?12,000 కంటే తక్కువగా ఉంటుందని కంపెనీ ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా విక్రయించనున్నారు. మార్చి 27 తరువాత వినియోగదారులు కొనుగోలు చేసుకోవచ్చు.

ఇన్ఫినిక్స్ నోట్ 50X: డిజైన్, డిస్ప్లే

ఖచ్చితమైన కొలతలు తెలియనప్పటికీ, ప్రీమియం వీగన్ లెదర్ ఫినిషింగ్ కలిగిన సీ బ్రీజ్ గ్రీన్ కలర్‌లో అందించనున్నారు. ఫినిషింగ్‌తో ఎన్చాన్టెడ్ పర్పుల్, టైటానియం గ్రే రంగులలో కూడా లభిస్తుంది. డిస్ప్లే పరిమాణం వెల్లడించలేదు, కానీ డైనమిక్ బార్ ఫీచర్‌తో వస్తుంది. ఇది ఐఫోన్ డైనమిక్ ఐలాండ్ లాగా పనిచేస్తుంది. MIL-STD-810H సర్టిఫికేషన్స్ ఉన్నాయి.

ఇన్ఫినిక్స్ నోట్ 50X: పనితీరు, ప్రాసెసర్

ఈ మోడల్ ప్రపంచంలోనే మొదటిసారి మీడియాటెక్ డైమెన్సిటీ 7300 అల్టిమేట్ చిప్‌సెట్‌తో విడుదల అవుతోంది. డైమెన్సిటీ 7300 ఇప్పటికే అనేక మోడళ్లలో వినియోగంలో ఉంది. కానీ అల్టిమేట్ వెర్షన్ ఓవర్ లాక్డ్ ప్రాసెసర్‌తో రానుంది. ఫాస్ట్‌నెస్, పనితీరు మెరుగుపరచడం దీని ప్రత్యేకత. 90fps వరకు గేమింగ్‌కు మద్దతుగా పనిచేస్తుంది. మల్టీ టాస్కింగ్‌ను సులభతరం చేయడం దీని మరో ప్రయోజనం. ఈ ఫోన్‌లో అనేక ఆన్ - డివైస్ AI ఫీచర్లు ఉన్నాయి. అందులో AI రైటింగ్ అసిస్టెంట్, AI డూడుల్ ఆధారిత ఇమేజ్ క్రియేషన్, AI-పోర్ట్రెయిట్ జనరేషన్, ఇన్ఫినిక్స్ ప్రత్యేక AI వాయిస్ అసిస్టెంట్ 'ఫోలాక్స్' ఉన్నాయి.

ఇన్ఫినిక్స్ నోట్ 50X: బ్యాటరీ, ఛార్జింగ్

5500mAh SolidCoremAh SolidCore బ్యాటరీ. 45W ఫాస్ట్ ఛార్జింగ్ ఫీచర్ ఉంది.

దీని వలన ఎక్కువ బ్యాకప్, వేగవంతమైన ఛార్జింగ్ లభిస్తుంది. కెమెరా వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. కానీ లీకైన సమాచారం ప్రకారం, ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంటుంది. అదనంగా, కెమెరా లెన్స్ కింద పిల్-ఆకారపు LED లైట్ అందించబడింది. ఇది నోటిఫికేషన్ LED గా ఉపయోగపడుతుంది.



## మొబైల్ అంటే అర్థం ఏంటి ? 99 శాతం మంది కరెక్ట్ ఆన్సర్ చెప్పలేరు..
## మీకు తెలిసిన సమాధానం కరెక్ట్ ఏమో చెక్ చేసుకోండి !

ప్రతిరోజూ మొబైల్ ఫోన్ వాడటం ఇప్పుడు సాధారణం. అయితే, మొబైల్ అనే పదానికి సరైన అర్థం చాలా మందికి తెలియదు. మొబైల్ అనేది కేవలం కమ్యూనికేషన్ పరికరం మాత్రమే కాదు, ఇది జీవితంలో అనేక మార్పులకు కారణమైంది. డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ లేకుండా జీవితం ఊహించలేని స్థాయికి వెళ్లింది. ఈ పరికరం కాల్‌లు చేయడం మాత్రమే కాదు, ఇంటర్నెట్, సోషల్ మీడియా, షాపింగ్, బ్యాంకింగ్, గేమింగ్ వంటి అనేక అవసరాల కోసం ఉపయోగిస్తారు.

మొబైల్ అనేది ఏ పదం నుండి వచ్చిందో తెలుసా?

ఇది ఇంగ్లీష్ పదమైన 'మొబైల్' నుండి వచ్చింది. దీనికి అర్థం కదిలే, ఎక్కడైనా తీసుకెళ్లేలా ఉండేది. ఈ పరికరం వినియోగదారులకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఎక్కడి నుంచైనా కమ్యూనికేట్ చేసే అవకాశాన్ని అందిస్తుంది.

మొబైల్ ఫోన్ మన జీవితంలో ఎలా కీలకంగా మారింది?

కమ్యూనికేషన్ చాలా సులభమైంది. మొబైల్ రాకముందు ల్యాండ్‌లైన్ ద్వారా మాత్రమే సంప్రదించగలిగేవారు. ఈ పరికరం రాగానే పరిస్థితి మారిపోయింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులతో ఎక్కడి నుంచైనా మాట్లాడగలుగుతున్నాం. ఇంటర్నెట్, సోషల్ మీడియా యాప్‌ల వినియోగం పెరిగిన తర్వాత మొబైల్ ఫోన్ అవసరం మరింత పెరిగింది. బ్రౌజింగ్, ఆన్‌లైన్ షాపింగ్, సోషల్ మీడియా పోస్ట్‌లు, అనేక డిజిటల్ పనులు స్మార్ట్‌ఫోన్ ద్వారా చేస్తుంటారు. ఈ పరికరం ప్రపంచాన్ని దగ్గర చేసింది.

మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు

టెక్నాలజీ జీవితాన్ని సులభతరం చేసినా, అదే టెక్నాలజీ అనేక సమస్యలకు దారితీస్తుంది. మొబైల్ ఫోన్ వల్ల లాభాలే కాదు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. వాటిపై ఓ లుక్ వేద్దాం.

మొబైల్ వల్ల ఆరోగ్య సమస్యలు..

ఎక్కువ సమయం మొబైల్ స్క్రీన్ ముందు గడపడం వల్ల కళ్లపోటు, తలనొప్పి, ఒత్తిడి పెరుగుతుంది. రేడియేషన్ కారణంగా నిద్రలేమి, మానసిక అలసట ఏర్పడుతుంది. ఫోన్ ఎక్కువగా వాడటం వల్ల మెదడు పనితీరు తగ్గే అవకాశం ఉంటుంది.



2. శారీరక సమస్యలు..

ఎక్కువ గంటలు మొబైల్ వాడటం మెడ నొప్పి, వీపు నొప్పి వంటి సమస్యలకు దారి తీస్తుంది. స్థిరంగా ఒకే చోట కూర్చొని మొబైల్ చూస్తే అధిక బరువు పెరగడం జరుగుతుంది. ఫోన్ వెలుతురును చూసిన తర్వాత నిద్రకు అంతరాయం ఏర్పడి మెళకువలు, నిద్రలేమి వస్తాయి.

3. మానసిక ప్రభావం..

సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపితే ఊహాజనిత భావోద్వేగాలు, ఒత్తిడి, అసంతృప్తి పెరుగుతాయి. మొబైల్ యాడిక్షన్ వల్ల కుటుంబ సభ్యులు, స్నేహితులతో బంధాలు దూరమయ్యే అవకాశం ఉంది. ఫోన్ మీద అధికంగా ఆధారపడటం ఏకాగ్రత తగ్గడం, చదువుపై ప్రభావం పడటం లాంటివి కలిగిస్తుంది.

4. భద్రతా సమస్యలు..

మొబైల్ ద్వారా వ్యక్తిగత సమాచారం హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువగా ఫోన్ వాడటంతో ఆన్‌లైన్ స్కాములు, డేటా లీకేజీ వంటి సమస్యలు ఎదురవుతాయి. పిల్లలు మొబైల్ వినియోగాన్ని అదుపు చేయకపోతే తప్పుడు సమాచారం, అసభ్య కంటెంట్‌కు బలికావచ్చు.

5. అనవసరంగా టైం వేస్ట్..


అనవసరంగా సోషల్ మీడియా, వీడియోలు చూస్తూ సమయం వృధా అవుతుంది. పని సమయంలో మొబైల్ చూసినప్పుడు ప్రొడక్టివిటి తగ్గిపోతుంది. చదువుకునే విద్యార్థులు ఎక్కువగా మొబైల్ వాడితే నష్టాలు కలుగుతాయి.

6. ఆర్థిక నష్టం

అధునాతన మొబైల్ ఫోన్లు, డేటా ఖర్చు ఎక్కువగా ఉండడం వల్ల ఆర్థికంగా భారమవుతుంది. గేమింగ్, ఆన్‌లైన్ షాపింగ్, అనవసరమైన సబ్‌స్క్రిప్షన్‌లతో అనవసర ఖర్చులు పెరుగుతాయి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

ప్రమాదకరమైన రేడియేషన్ తగ్గించడానికి ఫోన్‌ను శరీరానికి దూరంగా ఉంచాలి. అవసరమైనప్పుడు మాత్రమే మొబైల్ ఉపయోగించాలి. సోషల్ మీడియా, గేమింగ్‌కు సమయ పరిమితి పెట్టుకోవాలి. చదువు, పనికి భంగం కలిగించకుండా వినియోగించాలి. కుటుంబంతో, మిత్రులతో ప్రత్యక్షంగా ఎక్కువ సమయం గడపాలి. మొబైల్ ఉపయోగం నియంత్రితంగా ఉంటే ప్రయోజనకరం. లేకపోతే అది అనేక నష్టాలకు కారణం అవుతుంది.




## ఏఐ సాయంతో ఆధార్ సేవలు.. అథెంటికేషన్
## ఫ్రాడ్ డిటెక్షన్, వాయిస్ బేస్డ్ ఇంటరాక్షన్స్..! అన్నీ

: ప్రస్తుతం దేశంలో ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి డాక్యుమెంట్‌గా మారిపోయింది. దేశ వ్యాప్తంగా యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధార్ సేవలను అందిస్తోంది. ఆధార్ సర్వీస్ అప్‌గ్రేడ్ చేసేందుకు ఈ సంస్థ ఎప్పటికప్పుడు వివిధ చర్యలను తీసుకుంటోంది. ఇప్పుడు యూజర్ ఎక్స్‌పీరియన్స్ ఇంప్రూవ్ చేసేందుకు బెంగళూరుకు చెందిన డొమెస్టిక్ ఫుల్ స్టాక్ జనరేటివ్ ఏఐ స్టార్టప్ 'సర్వం ఏఐ' తో UIDAI ఒప్పందం చేసుకుంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ ప్రాసెస్‌లో ఎదురవుతున్న సవాళ్లు, ఇబ్బందుల గురించి రియల్ టైమ్ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడానికి ఈ కొలాబరేషన్ హెల్ప్ చేస్తుంది.

రెండు సంస్థల మధ్య ఒప్పందం

ఆధార్ సేవల్లో ఏఐ సొల్యూషన్స్ అమలు చేసేందుకు సర్వం ఏఐతో మార్చి 18న UIDAI అగ్రిమెంట్ కుదుర్చుకుంది. ఇందులో భాగంగా, వివిధ సేవలకు ఏఐని వాడుకోనుంది. ముఖ్యంగా అథెంటికేషన్ రిక్వెస్ట్‌ల సమయంలో ఏదైనా అనుమానాస్పద విషయాలు జరిగితే, వాటిని వెంటనే గుర్తించి ఆ సమాచారాన్ని ఆధార్ హోల్డర్లకు ఈ ఏఐ చేరవేస్తుంది. రియల్ టైం ఫ్రాడ్ అలర్ట్స్ పంపిస్తుంది. దీంతో ఆధార్ అథెంటికేషన్ ప్రాసెస్‌లో జరిగే మోసాలకు చెక్ పెట్టవచ్చు. అదే విధంగా, ఆధార్ యూజర్లకు వాయిస్ బేస్డ్ ఇంటరాక్షన్ సదుపాయాన్ని కూడా అందించనుంది. వినియోగదారులు ఈ ఫెసిలిటీని వాడుకుని తమకు కావాల్సిన పరిష్కారాలను పొందవచ్చు.

### పది భాషల్లో సేవలు

కొత్తగా వచ్చిన ఈ ఏఐ సొల్యూషన్స్.. ప్రస్తుతానికి మొత్తంగా 10 భాషల్లో వాయిస్ బేస్డ్ ఇంటరాక్షన్, ఫ్రాడ్ డిటెక్షన్ సేవలను అందించనుంది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, ఒడియా, పంజాబీ, హిందీ, ఇంగ్లీష్‌లో ఈ ఏఐ సొల్యూషన్స్ అందుబాటులో ఉన్నాయి. త్వరలో మరిన్ని భాషల్లో ఈ సేవలు విస్తరించనున్నాయి.

సరికొత్త సేవలు

సర్వం ఏఐతో అగ్రిమెంట్ కుదుర్చుకున్న తర్వాత UIDAI సీఈవో భువనేశ్ కుమార్ మాట్లాడారు. 'UIDAI అనేది ప్రజా కేంద్రీకృత సంస్థ. జీవన సౌలభ్యాన్ని సులభతరం చేయాలన్న నిబద్ధతలో భాగంగా మా లక్ష్యాన్ని చేరుకునే జర్నీలో UIDAI అనేది ఒక టెక్నాలజీ ఎవల్యూషన్‌గా నిలుస్తుంది' అని భువనేశ్ కుమార్ తెలిపారు. మరోవైపు, UIDAI తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ఎంతో గర్వంగా ఉందని, ప్రజలకు మంచి చేయడంలో ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి ఇది చక్కగా పనికొస్తుందని సర్వం ఏఐ కో ఫౌండర్ వివేక్ రాఘవన్ చెప్పుకొచ్చారు.

### డేటా సురక్షితమే..!

ఈ అగ్రిమెంట్‌తో ఆధార్ డేటా భద్రతపై అనుమానాలు చేస్తుండటంతో ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ క్లారిటీ ఇచ్చింది.

ఏ డేటా కూడా UIDAI ఎకోసిస్టమ్‌ను దాటి బయటకు పోదని, సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పాటిస్తూనే ఆధార్ హోల్డర్లకు అత్యుత్తమ సేవలు అందిస్తామని తెలిపింది.


ఆధార్ డేటా ప్రైవసీ, సెక్యూరిటీ విషయంలో ఎలాంటి రాజీ పడబోమని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## ఎలక్ట్రిక్ యాక్టివా ధర ఎంత?.. ఫుల్ ఛార్జ్ ఎన్ని కిలోమీటర్లు వస్తుంది?

: హోండా ఇటీవల తన ఫేమస్ స్కూటర్ యాక్టివా ఎలక్ట్రిక్ వెర్షన్, యాక్టివా E ను విడుదల చేసింది. ఇప్పుడు కంపెనీ హోండా యాక్టివా (హోండా యాక్టివా E) ఈ ఎలక్ట్రిక్ వెర్షన్‌ను డెలివరీ చేయడం ప్రారంభించింది. అంటే కంపెనీ ఇప్పుడు ఈ యాక్టివాను కొనుగోలుదారులకు డెలివరీ చేయడం ప్రారంభించింది. యాక్టివా E గురించి ప్రత్యేకత ఏమిటంటే ఈ స్కూటర్ 2 మార్చుకోగల 1.5kWh బ్యాటరీలతో వస్తుంది. యాక్టివా ఎలక్ట్రిక్ వెర్షన్ యాక్టివా E ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 102 కి.మీ.లు ప్రయాణించగలదని హోం డా పేర్కొంది. ఈ స్కూటర్‌లో 6KW స్వింగ్‌ఆర్మ్-మౌంటెడ్ మోటారు ఉంటుంది. ఈ స్కూటర్ మూడు రైడింగ్ మోడ్‌లను అందిస్తుంది: ఎకో, స్టాండర్డ్, స్పోర్ట్.ప్రత్యేకత ఏమిటంటే ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్టంగా గంటకు 80 కి.మీ వేగంతో దూసుకుపోతుంది. 7.3 సెకన్లలో 0 నుండి 60 కి.మీ వేగాన్ని అందుకోగలదు. ఈ స్కూటర్ 7-అంగుళాల TFT స్క్రీన్‌ను పొందుతుంది. దీనిలో బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, కాల్-SMS హెచ్చరికలు వంటి లక్షణాలు ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ 5 రంగుల్లో లభిస్తుంది. వీటిలో పెర్ల్ షాలో బ్లూ, పెర్ల్ మిస్టీ వైట్, పెర్ల్ సెరినిటీ బ్లూ, మ్యాట్ ఫాగీ సిల్వర్ మెటాలిక్, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్ ఉన్నాయి. ఎలక్ట్రిక్ యాక్టివా ముందు టైర్‌లో డిస్క్ బ్రేక్ ఉండగా, వెనుక టైర్‌లో డ్రమ్ బ్రేక్ ఉంది. దీనితో పాటు, హోండా కంపెనీ ఈ ఎలక్ట్రిక్ యాక్టివాలో 12-అంగుళాల అల్లాయ్ వీల్స్‌ను కూడా అందించింది. యాక్టివా ఎలక్ట్రిక్ వెర్షన్ యాక్టివా E ధర గురించి మాట్లాడుకుంటే, దాని ధర రూ. 1.17 లక్షలు (ఎక్స్-షోరూమ్). యాక్టివా E రోడ్‌సింక్ డుయో వేరియంట్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1,51,600.







: మీరు ఈ వేసవిలో కొత్త AC కొనాలని ప్లాన్ చేస్తుంటే, మీరు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ప్రతి AC , అది ఒక టన్ను అయినా, ఒకటిన్నర టన్ను అయినా లేదా 2 టన్ను అయినా, దానికి స్టార్ రేటింగ్ ఇవ్వబడుతుంది. మీరు ఏసీకి తక్కువ రేట్ పెడితే, విద్యుత్ వినియోగం అంత ఎక్కువగా ఉంటుంది. ఏసీ రేటింగ్ ఎంత ఎక్కువగా ఉంటే, విద్యుత్ బిల్లు అంత తక్కువగా ఉంటుంది. మీరు 5 స్టార్ రేటింగ్ ఉన్న ఎయిర్ కండిషనర్‌ను కొనుగోలు చేస్తే, AC చాలా తక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది. వేసవి వచ్చేసింది. అయితే వేసవి సమీపిస్తున్న కొద్దీ, ముందుగా గుర్తుకు వచ్చేది ఎయిర్ కండిషనింగ్. మండే ఎండలో ఏసీ లేకుండా జీవించడం గురించి ఆలోచిస్తేనే చెమటలు పడతాయి. వేసవికాలంలో AC ఒక ప్రధాన గృహోపకరణంగా మారింది. ఈ వేసవిలో మీరు కొత్త AC కొనబోతున్నట్లయితే, మీకు శుభవార్త ఉంది. ఈ రోజు మేము మీకు AC కి సంబంధించిన సమాచారాన్ని అందించబోతున్నాము. తద్వారా మీరు మీ ఇంటికి సరైన AC ని ఎంచుకోవచ్చు.

ఏసీ కొనేటప్పుడు ఎక్కువగా చర్చించబడే అంశం ఎన్ని టన్నుల ఏసీ కొనాలి అనేది. ఖచ్చితమైన సమాచారం లేకపోవడం వల్ల, ప్రజలు కొన్నిసార్లు తక్కువ లేదా ఎక్కువ సామర్థ్యం ఉన్న AC లను కొనుగోలు చేస్తారు. అప్పుడు వారు తక్కువ కూలింగ్, అధిక బిల్లులు మొదలైన సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తారు. చాలా మందికి 1 టన్ను AC మరియు 1.5 టన్ను AC మధ్య తేడా తెలియదు.

వేసవిలో మీ ఎయిర్ కండిషనర్ గదిని సరిగ్గా చల్లబరచాలనుకుంటే, 1 టన్ను మరియు 1.5 టన్ను సామర్థ్యం మధ్య వ్యత్యాసాన్ని మీరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మీరు గదికి తక్కువ సామర్థ్యం గల ఎయిర్ కండిషనర్‌ను తీసుకువస్తే, AC నడుస్తున్నప్పుడు కూడా మీరు వేడిని ఎదుర్కోవలసి రావచ్చు.

1 టన్ను & 1.5 టన్ను AC మధ్య తేడా ఏమిటి?

1 టన్ను & యొక్క ప్రత్యేక లక్షణాలు: 1 టన్ను AC యొక్క శీతలీకరణ సామర్థ్యం దాదాపు 12,000 BTU, ఇది చాలా శక్తి సామర్థ్యంతో కూడుకున్నది. అంతేకాకుండా, ఒక టన్ను ఏసీలు చిన్న పరిమాణంలో ఉంటాయి, కాబట్టి వాటిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సులభంగా మార్చవచ్చు. మీరు 120 చదరపు అడుగుల చిన్న గది లేదా డ్రాయింగ్ రూమ్ కోసం AC కొనాలనుకుంటే, 1 టన్ను AC సరిపోతుంది. 1 టన్ను ఎయిర్ కండిషనర్ తక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది, దీని ఫలితంగా విద్యుత్ బిల్లులు తగ్గుతాయి.

1.5 టన్నుల AC ప్రత్యేక లక్షణాలు: 1.5 టన్నుల AC యొక్క శీతలీకరణ సామర్థ్యం గంటకు 18,000 BTU, . అవి 1 టన్ను కంటే చాలా పెద్దవి, కాబట్టి అవి 150 చదరపు అడుగుల నుండి 200 చదరపు అడుగుల గదిని తక్షణమే చల్లబరుస్తాయి. 1.5 టన్నులలో విద్యుత్ వినియోగం కొంచెం ఎక్కువగా ఉంటుంది, కానీ ఇన్వర్టర్ టెక్నాలజీ ఉన్న AC లు విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తాయి.

AC కొనేటప్పుడు దీన్ని గుర్తుంచుకోండి.

ఈ వేసవిలో మీరు కొత్త AC కొనాలని ప్లాన్ చేస్తుంటే, మీరు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ప్రతి AC , అది ఒక టన్ను అయినా, ఒకటిన్నర టన్ను అయినా లేదా 2 టన్ను అయినా, దానికి స్టార్ రేటింగ్ ఇవ్వబడుతుంది. మీరు ఏసీకి తక్కువ రేట్ పెడితే, విద్యుత్ వినియోగం అంత ఎక్కువగా ఉంటుంది. ఏసీ రేటింగ్ ఎంత ఎక్కువగా ఉంటే, విద్యుత్ బిల్లు అంత తక్కువగా ఉంటుంది. మీరు 5 స్టార్ రేటింగ్ ఉన్న ఎయిర్ కండిషనర్‌ను కొనుగోలు చేస్తే, AC చాలా తక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది.

## ఈ వేసవిలో ఎలాంటి ఏసీ కొంటే బెటర్?.. ఈ తప్పులు అస్సలు చేయకండి..






## ఐఫోన్ యూజర్స్‌కి గుడ్ న్యూస్.. iOS 18.4 అప్‌డేట్ వచ్చేస్తుంది..

: ఐఫోన్ తన టెక్నాలజీని ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తూనే ఉం టుంది. కొత్తగా మరో అప్‌డేట్‌తో విని యోగ దారులను ఆకట్టుకునేందుకు సిద్ధం అ య్యింది.

పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..

ఆపిల్ వచ్చే నెలలో iOS 18.4 ను విడుదల చేయనుంది. ఈ కొత్త అప్‌డేట్ భారతీయ ఐఫోన్ వినియోగదారులకు AI ఫీచర్లతో పాటు ప్రోడక్టవిటీ, గోప్యతలో మెరుగుదలలను అందించనుంది. ఇందులో అత్యంత ప్రత్యేకమైన ఫీచర్ భారతీయ ఇంగ్లీషులో ఆపిల్ ఇంటెలిజెన్స్ సపోర్ట్ చేయడం. దీని ద్వారా భారతీయ వినియోగదారులు వారి స్థానిక ఆంగ్ల మాండలికంలో సిరి, ఇతర AI ఫీచర్లను ఉపయోగించుకోవచ్చు.

భారతీయ ఇంగ్లీషులో ఆపిల్ ఇంటలిజెన్స్:

ఇప్పటివరకు ప్రజలు భారతీయ ఇంగ్లీషులో AI ఫీచర్లను ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు, ఆపిల్ ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురావడం వల్ల, భారతీయ వినియోగదారులు వారి ప్రాంతీయ యాసలో సులభంగా AI సర్వీసులను ఉపయోగించు కోగలుగుతారు. ఈ ఫీచర్ సంభాషణలను మరింత సహజమైన, స్పష్టమైనదిగా మారుస్తుంది.




సిరి అప్‌గ్రేడ్: టైప్ టు సిరి కొత్త అనుభవం

iOS 18.4లో సిరి ఫీచర్‌లో కూడా మరింత మెరుగుదల కనిపిస్తుంది. ఈ అప్‌డేట్‌తో, టైప్ టు సిరి ఫీచర్‌ను కూడా కొత్తగా అప్ గ్రేడ్ చేశారు. ఇప్పుడు, సిరి స్పందించినప్పుడు కీబోర్డ్ దానికి అదే పని చేస్తుంది. దీంతో వినియోగదారుల కోసం సంభాషణలు మరింత సజావుగా జరుగుతాయి.

రాబోయే iOS 18.4 అప్‌డేట్‌లో, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సెల్యులార్, Wi-Fi సిగ్నల్ బలాన్ని చూసేందుకు కొత్త కంట్రోల్ సెంటర్ టోగుల్‌లను జోడిస్తున్నారు. అలాగే, బ్రైట్‌నెస్, సౌండ్ స్లయిడర్‌లను కొత్తగా డిజైన్ చేసి, వాటి రంగులను మార్చారు. ఈ అప్‌డేట్స్‌తో పాటు, ఆపిల్ కొత్త "యాంబియంట్ మ్యూజిక్" ఫీచర్‌ను కూడా విడుదల చేస్తోంది, ఇది "స్లీప్", "చిల్", "ప్రొడక్టివిటీ", "వెల్‌బీయింగ్" అనే నాలుగు సౌండ్ కేటగిరీలను అందిస్తుంది.

ఎమోజీలు, గోప్యతా ఫీచర్లు

ఈ అప్‌డేట్‌లో కొత్తగా ఏడు ఎమోజీలు కూడా ఉన్నాయి. వీటిలో కళ్ళ కింద క్యారీ బ్యాగ్స్ ఉన్న ముఖం, వేలిముద్ర, ఆకులు లేని చెట్టు, ఒక వేరు కూరగాయ, వీణ, పార, స్ప్లాష్ వంటి ఎమోజీలు ఉన్నాయి. అలాగే, వినియోగదారుల గోప్యతా అవసరాలను గుర్తించి, కొన్ని కొత్త సెక్యూరిటీ కూడా జోడించారు.

ఏప్రిల్ 2025లో విడుదల

ప్రస్తుతం iOS 18.4 బీటా పరీక్ష దశలో ఉన్నది. ఈ అప్‌డేట్ ఏప్రిల్ 2025లో విడుదల అయ్యే అవకాశం ఉంది. భారతీయ ఐఫోన్ వినియోగదారులు ఈ అప్‌డేట్‌తో ఏ కొత్త ఫీచర్లను పొందనున్నారో, అప్పుడు మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చు.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక TGTEL/25/A0784

ఆదివారం - 29 - జూన్ - 2025

# తెలుగు దించేసిన మిథా రఘునాదన్!






పెట్టుకుని భాషపై పట్టు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. నార్త్ కంటే సౌత్ నుంచి వచ్చిన భామలు తెలుగు భాష ఎక్కువగా మాట్లాడుతుంటారు. లేదంటే? కాజల్ అగర్వాల్, తమన్నా తెలుగు మాట్లాడినట్లే ఉంటుంది. కానీ ఓ తమిళ అమ్మాయి ఒక్క సినిమా కూడా రిలీజ్ అవ్వకుండా తెలుగు మాట్లాడిన తీరు చూస్తే ఎంతో ముచ్చటేస్తుంది. ఆమె మీథా రఘునాదన్. '3బీహెచ్ కె' సినిమాలో హీరోయిన్. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్

దేశ భాషలందు తెలుగు లెస్స. కానీ ఆ తెలుగును తెలుగు వాళ్లే సరిగ్గా మాట్లాడలేని పరిస్థితి అప్పుడప్పుడు సినిమా ఇండస్ట్రీలో కనిపిస్తుంటుంది. అలాంటి సందర్భం చూసినప్పుడల్లా తెలుగు భాష ఏమైపోతుందనే ఆందోళన వ్యక్తమవుతుంటుంది. తెలుగు మాట్లాడటం వచ్చినా? మాట్లాడని వారు చాలా మంది ఉన్నారు. స్వచ్ఛమైన తెలిసిన తెలుగు భాషలో మాట్లాడితే నామోషీ ఫీలవుతుంటారు. ప్రతిగా ఇంగ్లీష్ మాట్లాడుతుంటారు. ఇక హీరోయిన్ల విషయానికి వస్తే అందరూ తెలుగు నేర్చుకోలేకపోయినా కొందరు నేర్చుకుంటారు. నేర్చుకున్నంత వరకూ తెలుగులో మాట్లాడే ప్రయత్నం చేస్తుంటారు. ఇది హర్షించదగ్గ విషయం. వరుసగా అవకాశాలు వస్తున్నాయంటే తెలుగు ట్యూటర్ ని

హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా అమ్మడు తెలుగు ఎంత చక్కగా మాట్లాడిందంటే? తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్ని స్తున్నాను. ఏవైనా తప్పులుంటే క్షమించండని స్పీచ్ మొదలు పెట్టింది. మీరు నన్ను 'గుడ్ నైట్' సినిమాలో చూసి ఉంటారు. అందులో నా పాత్ర పట్ల చూపించిన ప్రేమకు ధన్య వాదాలు. చిన్నప్పుడు స్కూల్ ట్రిప్ కోసం హైదరాబాద్ తొలిసారి వచ్చాను. ఆ తర్వాత హైదరాబాద్ రావడం ఇదే. ఈ మధ్యలో ఎప్పుడూ రాలేదు. '3 బీహెచ్ కె' ని ప్రేమతో హృదయపూర్వకంగా చేసాం. అందరూ తప్పక చూడండి. ఆ సినిమా తర్వాత తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తున్నాయని ఆశిస్తున్నా అంటూ ఎంతో చక్కాగా మాట్లాడింది. మీథా రఘునాధన్ తెలుగు మాట్లాడటం చూసి పక్కనే ఉన్న సిద్దార్ద్ నోరెళ్ల బెట్టాడు. తమిళ అమ్మాయి ఇంత చక్కగా తెలుగు మాట్లాడుతుందేంటని ఓకింత ఆశ్చర్యపోయాడు. సాధారణంగా తమీళియన్స్ తెలుగు మాట్లాడటానికి ఇష్టపడరు. భాషా బేధంతో విడిపోయిన రాష్ట్రం కావడంతో తెలుగు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తుంటారు. కానీ మీథా రఘునాదన్ మాత్రం సినిమా రిలీజ్ కు ముందే తెలుగు వాళ్ల మనసుల్లో స్థానం సంపాదించింది.





# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!





టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె 'బంగారం' అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన 'రక్త బ్రహ్మాండ'లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. "ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం" అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# సన్నని నడుములో శ్రియా లెహంగా సొయగాలు






సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి. ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. 'శివాజీ'లో రజనీకాంత్‌కు జోడిగా, 'గౌతమిపుత్ర శాతకర్ణి'లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో 'దృశ్యం' సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె 'ఆర్ఆర్ఆర్' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్‌బినేషన్ ఫియర్‌లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపించింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది. మరోవైపు యాడ్స్, ఫ్యాషన్ ఫోటోషూట్‌లతోనూ బిజీగా ఉంది.



# భాగ్యం ఇదేం మాస్ రాంపేజ్ బాబోయ్..!



టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# జూలై నుంచి ప్రభాస్ రంగంలోకి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తోన్న 'రాజాసాబ్' రిలీజ్ తేదీ ప్రకటించిన నాటి నుంచి మళ్లీ జోష్ అందుకుంది. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. అప్పటి వరకూ ఎలాంటి బజ్ లేని సినిమాకు ఒక్కసారిగా ఊపొచ్చింది. రిలీజ్ ఆలస్యమైనా? పడిపోయిన బజ్ అంతా మళ్లీ పైకి లేస్తోంది. సినిమాపై ప్రేక్షకాభిమానుల్లో ఉత్సాహం మొదలైంది. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో కొత్త అప్ డేట్ బయ టకు వచ్చింది. త్వరలో మొదలు కాబోయే కొత్త షెడ్యూల్ షూటింగ్ లో ప్రభాస్ జూలై మొదటి వారం నుంచి పాల్గొంటాడు. హైదరాబాద్ లో నిర్మించిన ప్యాలెస్ సెట్ లో ప్రభాస్ తో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ దాదాపు పూర్తయినట్లేనని తెలుస్తోంది. అనంతరం పాటల చిత్రీకరణకు రంగం సిద్దమవుతుంది. పాటలకు సంబంధించి విదేశాలు వెళ్లనున్నట్లు సమాచారం. ఇండియాలో కూడా కొన్ని ఎగ్జోటిక్ లోకేషన్లలో పాటల చిత్రీకరణ ఉంటుందని తెలిసింది. అందులో భాగంగా కశ్మీర్ లో ఓ పాట ప్లాన్ చేస్తున్నారట. వీటికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. డార్లింగ్ 'రాజాసాబ్' కు డేట్లు ఇచ్చాడంటే పౌజీ నుంచి విరామం దొరికినట్లు తెలుస్తోంది. భారీ వార్ అండ్ లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్లో పౌజీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం ప్రభాస్ శారీరకంగానూ ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రాజాసాబ్ కు పూర్తి స్థాయిలో డేట్లు కేటాయించలేకపోయారు. పౌజీకి విరామం ఇచ్చిన సమయంలో ఈ సినిమాకు డేట్లు ఇస్తున్నారు. ఈ కారణంగానే రిలీజ్ ఆలస్యమవుతుంది. ఎట్టకేలకు రాజాసాబ్ ముగింపు దశకు చేరుకుంది. కాబట్టి ఈ షెడ్యూల్ తో ప్రభాస్ పోర్షన్ అంతా పూర్తవుతుంది. అటుపై మళ్లీ పాటల చిత్రీకరణ కోసం డేట్లు ఇవ్వాల్సి ఉంటుంది.

# రష్మిక తో హను శిష్యుడు పెద్ద సాహసమే!




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నేడు పాన్ ఇండియానే షేక్ చేస్తోన్న నటి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అమ్మడి క్రేజ్ ఆకాశాన్నంటుతుంది. ఇప్పుడిప్పుడే ఆ క్రేజ్ ను సోలోగా ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని చూస్తోంది. ఇప్పటికే 'మైసా' అనే చిత్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. పోస్టర్ లో రష్మిక ఆహార్యం ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా రష్మిక కళ్లలో హావభాలు కనికట్టు చేస్తున్నాయి. రష్మిక కళ్లతో నటించగల రేర్ నటి. ఈ రకమైన పెర్ఫార్మెన్స్ గతంలో జ్యోతిక ఇచ్చేది. మేల్ నటుల్లో సూర్య కు మళ్లీ ఆ ఇమేజ్ ఉంది. ఆ తర్వాత మళ్లీ రష్మికకే ఆఛాన్స్ దక్కింది. మైసా చిత్రాన్ని తెరకెక్కి స్తోంది దర్శకుడు హను రాఘవపూడి శిష్యుడు అని తెలిసింది. పలు సినిమాలకు హను వద్ద పనిచేసిన రవీంద్ర పుల్లె ఈ సినిమాతోనే దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. రష్మిక ట్యాలెంట్ ని...పాన్ ఇండియా క్రేజ్ ని తెలివిగా ఆరంభంలోనే వినియోగించుకుంటున్నాడు. ఇప్పటి వరకూ 'మైసా'పై పాజిటివ్ ఇంప్రెషన్ ఉంది. సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుంది. అయితే రష్మికకు ఇదే తొలి లేడీ ఓరియేంటెడ్ చిత్రం. దీంతో తెరపై ఆమెని ఎలా ఆవిష్కరించబోతున్నాడు? అన్న టెన్షన్ రష్మిక అభిమానుల్లో ఉంది. రష్మికకు మేల్ అండ్ ఫీమేల్స్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. తనకంటూ ప్రత్యేక మైన ప్యాన్ బేస్ ఉంది. రష్మిక కోసమే థియేటర్ కు వచ్చే ఆడియన్స్ ఉన్నారు. అంతటి క్రేజీ బ్యూటీతో లేడీ ఓరియేంటెడ్ అంటే? ప్రేక్షకుల్ని అంతే ఎంగేజ్ చేయాలి. ఇందులో ఎక్కడ తేడా జరిగినా విమర్శలు తప్పవు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కొత్త దర్శకుడు పని చేయాల్సి ఉంటుంది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.